జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## మరోమారు భగ్గుమన్న పసిడి ధర

**రూ.600 పెరిగి రూ.89,450కి చేరిక**

న్యూఢిల్లీ,మార్చి13(ప్రజాజ్యోతి): తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పైకెగసింది. అంతర్జాతీయ మార్కెట్లలో పెరిగిన డిమాండ్ కారణంగా దేశీయంగా మరోసారి పసిడి ధర ఆకాశాన్ని తాకింది. దేశ రాజధాని

మిగతా1 2లో..

## ఆమ్ ఆద్మీకి వరుస షాక్‌లు

**మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు**

**రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సమాచారం**

న్యూఢిల్లీ,మార్చి13(ప్రజాజ్యోతి): ఆమ్ ఆద్మీ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలపై కేసుల నమోదుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అనుమతి ఇచ్చినట్లు సమాచారం. దిల్లీలోని పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణంలో రూ.1300 కోట్ల మేర కుంభకోణం

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 14 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 06 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఫాల్గుణ మాసము, ఉత్తరాయణము, శిశిర ఋతువు, సూర్యోదయం : 06:29 AM, సూర్యాస్తమయం : 06:30 PM. దిన ఆనందాది యోగము : ధాత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# గవర్నర్ ప్రసంగానికి చర్చకు రావాలి

## కేసీఆర్ వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారు

- బీఆర్ఎస్ పాలనలో ఒక్క పాలసీని తేలే
- కాంగ్రెస్ పాలనలో చేసినన్నీ పాలసీలు ఎవరూ చేయలే
- ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం
- అందుకే ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చాం
- గాంధీ కుటుంబంలో నాకుమంచి అనుబంధం..
- దానిని ఎవరి కోసం నిరూపించుకోవాల్సిన అవసరం లేదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): మాజీ సీఎం కేసీఆర్ చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే ఏం లాభమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకవేళ చర్చకు వస్తే వారే చేసిన తప్పులేంటే వివరించే అవకాశం ఉంటుందని.. తద్వారా ప్రజలకు తెలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు.

మిగతా 12లో..



## తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

- ఓబామా లాంటి ప్రముఖుల హాజరు
- 60దేశాల ప్రతినిధులకు ఆహ్వానం
- కేంద్రాన్ని అనుమతి కోరాం: రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,మార్చి13(ప్రజాజ్యోతి): తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని చెప్పారు. భారత్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని.. ఆ విషయంపైనే విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలుస్తున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'మిస్ వరల్డ్' పోటీలు జరగనున్నాయని.. నెలరోజుల పాటు దీనికి సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. దీనికోసం రెండు రోజుల్లో అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు .విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు దిల్లీ చేరుకున్న సందర్భంగా సీఎం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. గాంధీ

మిగతా 12లో..

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

**జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి**

న్యూఢిల్లీ,మార్చి13(ప్రజాజ్యోతి): రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి గురువారం కలిశారు. ఈసందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న

మిగతా 12లో..

# మాటల యుద్ధం

## సభ అందరిదీ.. మీ సొంతం కాదు

## స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు



- జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలతో అసెంబ్లీలో దుమారం
- బేషరతు క్షమాపణలకు కాంగ్రెస్ డిమాండ్
- స్పీకర్‌ను అవమానించారంటూ ఆందోళన
- క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాటల యుద్ధం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల విమర్శలు, ప్రతివిమర్శలు
- సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మండిపాటు
- సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్

హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీలో భారాస ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. తొలుత జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ సభ అందరిదీ.. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరఫున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు' అని వ్యాఖ్యానించారు. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడారని స్పీకర్ ఆక్షేపించారు. జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. స్పీకర్‌ను దూషించేలా ఆయన మాట్లాడారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జగదీశ్‌రెడ్డి మాట్లాడిన ప్రతి పదాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన అహంకారంతో మాట్లాడకుండా క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జగదీశ్‌రెడ్డి ఏం తప్పు మాట్లాడారని ప్రశ్నించారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయనడంలో తప్పులేదన్నారు. శాసనసభ అంటే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి సంబంధించినది కాదన్నారు. ఈ క్రమంలో దళిత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా మండిపడ్డారు. దళితులంటే బిఆర్ఎస్‌కు పడదని, అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని

మిగతా 12లో..

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్
- సమావేశాలు ముగిసేవరకు వేటు
- సస్పెన్షన్ ఏకపక్ష నిర్ణయం: హరీష్ రావు
- ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు
- మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ ఆరోపణ
- ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొన్నం
- ఈ సస్పెనషన్ ఓ లెక్క కానేకాదు: జగదీశ్ రెడ్డి



హైదరాబాద్,మార్చి 13(ప్రజాజ్యోతి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నుకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు - సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో

మిగతా 12లో..

## 15నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి

మిగతా 12లో..

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

- 22న జెఎసి సమావేశానికి రేవంత్‌కు డిఎంకె ఆహ్వానం
- పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడించిన రేవంత్
- తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ
- భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికీ ఆహ్వానం
- ఢిల్లీలో వెల్లడించిన సీఎం రేవంత్



న్యూఢిల్లీ,మార్చి13(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఎసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణఃఘా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని ఈ నెల 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు. ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ పక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు.

## తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

### ఎట్టకేలకు చట్టసభలోకి దాసోజు శ్రవణ్



హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దాసోజు శ్రవణ్ ఎట్టకేలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం దక్కించుకున్నారు. గతంలో గవర్నర్ కోటాలో దాఓజును నామినేట్ చేసినా ఆనాటి గవర్నర్ తమిళిసై తిరస్కరించడంతో ఆయన అవకాశం కోల్పోయారు.

## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

మహబూబ్‌నగర్,మార్చి13(ప్రజాజ్యోతి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక

మిగతా 12లో..

# సంపాదకీయం

## జనాభా పెరుగుదల...దుర్మార్గపు ఆలోచన !

రాజకీయ నాయకుల ఆలోచనలు..వారి చర్యలు ఎంత ప్రమాదకరంగా ఉంటాయో తాజాగా జరుగుతున్న ఉదంతాలే నిదర్శనం. ముఖ్యంగా తమిళనాట డిఎంకె చేస్తున్న విన్యాసాలు జుగుప్సను కలిగిస్తున్నాయి. దీనికి కొన్ని రాజకీయ పార్టీలు వంతపాడుతున్నాయి. వీరి ఆలోచనలను ప్రథమంగా ప్రజలు పాతరేయాలి. హోళీ సందర్భంగా వీరి దురాలోచలనను తగలబెట్టాలి. వారి దుర్మార్గాలపై రసాయన రంగునీళ్లు చల్లాలి. అవసర మైతే ఎక్కడిక్కడే నిలదీయాలి. రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం ఎంతకైనా తెగిస్తారని గుర్తించాలి. ఇందులో ఒకటి నియోజకవర్గాల పునర్విభజన...మరోటి జనభా పెరుగుదల. వీటితో పాటు హిందీ వ్యతిరేకత. జనాభా పెరుగుదల గురించి రాజకీయ పార్టీలు విపరీత వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఇప్పటికే జనవిస్ఫోటనంతో దేశంలో ఆకలి, దరిద్రాలను అనుభవిస్తోంది. ఉన్న జనానికే సౌకర్యాలు లేవు. ఉద్యోగాలు లేవు. ఉపాధి లేదు. దేశం వీరిని భరించే స్థితిలో లేదు. ఈ సమయంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడాల్సిన రాజకీయపార్టీలు తమ సీట్ల రాజకీయ కోసం జనాభాను పెంచాలన్న ప్రతిపాదనతో వస్తున్నాయి. విజినరీ చంద్రబాబు కూడా జనాభా గురించి మాట్లాడుతున్నారు. మరి ఆయన తనయుడు ఒక్కరినే ఎందుకు కన్నారో చెప్పాలి. జనాభా కారణగా పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు తగ్గుతాయన్న భయంతో జనాభా పెరగాలన్న డిమాండ్‌ను డిఎంకె చేపట్టింది. వీరి సీట్ల కోసం జనం త్యాగాలు చేయాలి. పిల్లలను కని రోడ్డున పడేయాలి. వారేమైనా ఫర్వాలేదు. వీరికి మాత్రం సీట్లు పెరిగితే, సీట్లతో రాజకీయ పదవులను అనుభవించవచ్చు. ఇదీ వీరి రాజకీయం. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. జనాభా పెరుగుదల అన్నది భారత్‌ను ఎంతగా దెబ్బతీస్తున్నదో తెలుసుకోలేని మూర్ఖ రాజకీయ నేతలు మనకు దాపురించారు. ఈ విషయాల్లో తమిళనాడులోని డిఎంకె రచ్చ చేస్తోంది.పిల్లలను కనండి అంటూ తండ్రీ కొడుకులు స్టాలిన్, ఉదయనిధులు ఢంకా బజాయిస్తున్నాయి. ఎందుకంటే మరోమారు అధికారంలోకి రావాలంటే రచ్చచేయాలి. అందుకే ఏడాది ముందునుంచే పక్కా ప్రణాళికతో రచ్చను మొదలు పెట్టారు. దానిని డిఎంకె తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు తీసుకుని వెళ్లింది. ప్రధానంగా హిందీ వ్యతిరేకతను పరిశీలిస్తే.. ప్రజలు తమిళం తప్ప ఇతర భాషలు నేర్చుకుంటే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అన్న భయం ముందు నుంచీ వీరికి ఉంది. తమిళనాడులో హిందీని ప్రవేశించకుండా చేయడంలో వీరి ఉద్దేశం అదే. ప్రజలు హిందీ నేర్చుకుంటే ఎక్కడ జాతీయ రాజకీయాల ప్రభావంలో పడిపోతారో అన్న భయమే వీరి హిందీ వ్యతిరేకతకు కారణం. విద్యార్థి దశ నుంచే ఇంగ్లీష్, హిందీ లాంటి భాషలు నేర్చుకుంటే దేశంతో పాటు, ప్రపంచాన్ని చుట్టి రావాచ్చు. దేశంలో సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే వీలుంటుంది. కానీ దీనిని వ్యతిరేకించడం ద్వారా ప్రజలను తమిళానికే పరిమితం చేయాలన్న దుర్మార్గపు ఆలోచన డిఎంకెదని చెప్పడంలో తప్పులేదు. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంతమంచిదని తాజాగా రాజ్యసభ ఎంపి సుధామూర్తి చేసిన వ్యాఖ్యలు కనువిప్పు కావాలి. అలాగే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా పలు సందర్భాల్లో లోక్‌సభ వేదికగా హిందీవ్యతిరేకతపై తమిళ పార్టీలను ఏకిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేస్తున్న కొద్దీ ఈ ప్రక్రియపై వివాదాలు సృష్టించే పనిలో డిఎంకె పడింది. కేవలం సీట్ల గురించి మాట్లాడితే బాగోదని జనాభా తగ్గుదల, హిందీ వివాదాన్ని డిఎంకె నెత్తికెత్తుకుంది. ఇప్పటికే 140 కోట్లు దాటిన భారత జనాభా ఇంకా పెరగాలి. సీట్లు పెరగాలి. తాము మాత్రమే అధికారంలో ఉండాలి అన్న ధోరణిలో రాజకీయ పార్టీల విన్యాసాలు ఉన్నాయి. దేశాన్ని కులాల వారీగా విభజించే పనిలో కాంగ్రెస్ పడింది. జనాభా పేరుతో డిఎంకె, టిడిపిలు విపరీత విన్యాసాలు మొదలు పెట్టాయి. పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయే దక్షిణాది రాష్ట్రాలేనని ఓ పసలేని వాదనను తెరపైకి తెచ్చారు స్టాలిన్. అఖిలపక్ష భేటీకి పిలుపునిచ్చారు. అన్ని పార్టీల నేతలకు, ముఖ్యంగా దక్షిణాది నేతలకు లేఖలు రాసారు.ఈ క్రమంలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు పునర్విభజన విధివిధానాలను తప్పుబడుతూ, జనాభా ప్రాతిపదికన కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలో తమ తమ రాష్ట్రాల భాగస్వామ్యం ఆధారంగా పునర్విభజన జరగాలంటున్నారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి.. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదిన ఒక్క సీటు కూడా తగ్గదని చెప్పారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇదే చెప్పారు. అయితే వీరి బాధ ఇది కాదు. రచ్చ చేయడం ద్వారా ప్రజల్లో ఇమేజ్ పెంచుకునే ఆలోచనలో డిఎంకె ఉంది. గతంలో రాహుల్ రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని, రాజ్యాంగానికి ముప్పు వాటిల్లిందని ఊరూవాడా తిరిగారు. జనాభా ప్రాతిపదికన జరిగే పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే కనుక ఇప్పటినుంచి పిల్లలను కనాలని డిఎంకె ఇచ్చిన పిలుపును టిడిపి కూడా అందుకుంది. ఎపిలో ఉన్న వనరులతో అభివృద్ధి చేయలేక గతంలోనే జగన్ చతికిల పడ్డారు. ఉన్న డబ్బును పెన్షన్లకే వెచ్చిస్తున్నారు. ఇదే పెద్ద పానా విజయంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ దశలో జనాభా పెంచాలని చంద్రబాబు లాంటి విజినరీనేత మాట్లాడడం ఆశ్చర్యంగా ఉంది. జనాభా ప్రాతిపదికన ఓ సీటు తగ్గితే కొంపలేం మునుగుతాయి. కుటుంబ నియంత్రణపై గతంలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషి వల్ల జనాభా తగ్గిందని అంటున్నారు. ఇదే నిజమైతే..ఉత్తరాదిలో కూడా ఇలాగే చేయాలని డిమాండ్ చేయాలి. ఉత్తరాదిలో కూడా జనాభా నియంత్రణ చర్యలకు చంద్రబాబు సూచనలు చేయవచ్చు. కుటుంబ నియంత్రణపై కేంద్రంలోని పెద్దలు గతంలో ఇచ్చిన ఆదేశాలను తూచ తప్పక పాటించి, జనాభా పెరుగుదలను నియంత్రించేచేలా చేయాలి. ఇప్పుడున్న దేశానికి ఇంత జనాభా అసవరం లేదని గుర్తించాలి. జనాభాతో సీట్లు దక్కించుకునే దుర్మార్గపు ఆలోచన వియరమించి జనాభా నియంత్రణకు పూనుకోవాలి. దేశవ్యాప్తంగా ఇది అమలు కావాలి. హిందీ వ్యతిరేకేతను డిఎంకె వీడాలి. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్న పార్టీలకు ప్రజలు సమయం చూసి బుద్ధి చెప్పకపోతే నష్టపోయేది మనమేనని గుర్తించాలి.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. జగదీశ్ రెడ్డిని ఈ సెషన్ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించగానే.. హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఉరిశిక్ష వేసేటప్పుడు కూడా చివరిసారిగా మాట్లాడేందుకు అవకాశం ఇస్తారు సర్.. మీరు ప్రధాన ప్రతిపక్షానికి మీరు మైక్ ఇవ్వరా సర్ అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సభలో మాట్లాడేందుకు మాకు ఎందుకు అవకాశం ఇవ్వరని హరీశ్‌రావు సభాపతిని ప్రశ్నించారు.స్పీకర్ నిర్ణయాన్ని నిరసిస్తూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వచ్చారు. తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ నుంచి బయటకు వచ్చిన జగదీశ్ రెడ్డి కేసీఆర్ ఛాంబర్‌లో కూర్చున్నారు. అక్కడ్నుంచి కూడా వెళ్లిపోవాలని చీఫ్ మార్షల్ జగదీశ్ రెడ్డికి సూచించారు. సభ నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ సభ్యులు చీఫ్ మార్షల్‌కు సూచించారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కూర్చుంటే అభ్యంతరమేంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు.

# మాటల యుద్ధం

మొదటిపేజీ తరువాయి..

స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. జగదీశ్ రెడ్డిని ఈ సెషన్ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించగానే.. హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఉరిశిక్ష వేసేటప్పుడు కూడా చివరిసారిగా మాట్లాడేందుకు అవకాశం ఇస్తారు సర్.. మీరు ప్రధాన ప్రతిపక్షానికి మీరు మైక్ ఇవ్వరా సర్ అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సభలో మాట్లాడేందుకు మాకు ఎందుకు అవకాశం ఇవ్వరని హరీశ్‌రావు సభాపతిని ప్రశ్నించారు.స్పీకర్ నిర్ణయాన్ని నిరసిస్తూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వచ్చారు. తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ నుంచి బయటకు వచ్చిన జగదీశ్ రెడ్డి కేసీఆర్ ఛాంబర్‌లో కూర్చున్నారు. అక్కడ్నుంచి కూడా వెళ్లిపోవాలని చీఫ్ మార్షల్ జగదీశ్ రెడ్డికి సూచించారు. సభ నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ సభ్యులు చీఫ్ మార్షల్‌కు సూచించారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కూర్చుంటే అభ్యంతరమేంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆదేశించాలన్నారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని కోరాం. అయినా, పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులతో మాట్లాడించి.. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకుంటారని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొని వచ్చామని.. ఈ సస్పెన్షన్ తనను ఏమాత్రం భయపెట్టలేదని సూర్యాపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభ్యులతో కలిసి అంబేద్కర్ భారీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ రోజు రాష్ట్రంలో ఏం జరుగుతుందో.. శాసనసభలో ఏం జరుగుతుందో ప్రజలంతా చూశారు. మేం మాట్లాడుతున్న సందర్భంలో దురదృష్టవశాత్తు.. శాసనసభలో ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన సభ్యులు మాట్లాడుతున్న దాన్ని లైవ్ కూడా ఇవ్వడం లేదని ప్రజలు మాకు చెబుతున్నరు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం నిజాలు దాచిపెడుతామనుకుంటే సాధ్యం కాదని అన్నారు. శాసనసభలో ఒక్కరోజు కూడా అన్‌పార్లమెంటరీ వర్డ్ కానీ, ఇతరులను కించపరిచేవిధంగా, శాసనసభ హుందా తనాన్ని తగ్గించే విధంగా కానీ నేను ఎప్పుడూ మాట్లాడలేదు. ప్రత్యేకించి చైర్‌కు సంబంధించి.. స్పీకర్ అధికారాలు ఏందో.. స్పీకర్ విధులు ఏంటో అన్నీ నాకు తెలుసు. ఎక్కడా కూడా స్పీకర్ గౌరవానికి భంగం కలిగించే పద్ధతుల్లో మాట్లాడలేదు. ఇది కేవలం ప్రభుత్వ కుట్ర. ఈ చర్యకు స్పీకర్ సమ్మతిస్తరని నేను అనుకోవడం లేదు. ఎంత దురదృష్టకరమంటే.. జరిగింది చర్చ నాకు, కాంగ్రెస్ పార్టీకి మధ్యన. స్పీకర్ పెద్దమనిషిగా.. రెఫరీగా ఉంటారు కాబట్టి.. ఆయనను పదేపదే రిక్వెస్ట్ చేశాను. కాంగ్రెస్ సభ్యులు ఇద్దరు 1.20గంటలు మాట్లాడారు. అప్పుడు మా సభ్యులు అభ్యంతరం తెలుపలేదు.. వారు సాఫీగా మాట్లాడుకున్నరు' అని తెలిపారు.

స్పీకర్ నాకు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ తరఫున మాట్లాడేందుకు కేసీఆర్ నాకు అవకాశం ఇచ్చారు. నేను దానికి సంబంధించి రాత్రి జిల్లాలోని రైతులు, అన్నివర్గాల ప్రజలతోని మాట్లాడాను. వాళ్ల సమస్యలను ఎలా ప్రతిబింబించాలి.. రాష్ట్రంలో ఎండిపోతున్న పొలాలు, అక్కడ రైతులు చెబుతున్న బాధలు.. వివిధ వర్గాల ప్రజలు ఎలా మోసపోయామని చెబుతున్నరో.. వాటన్నింటిని శాసనసభలో మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశాను. అందులో ఎక్కడా ఒక్క తప్పుమాట, పొరపాటు మాట.. స్పీకర్‌ను కించపరిచే మాట లేదు. ప్రభుత్వాన్ని నిలదీసే మాట ఉంది. ప్రభుత్వం బట్టలు విప్పే మాట ఉంది.. ఉండి తీరుతుందని అన్నారు. ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్షంగా మా బాధ్యత అన్నారు. శాసనసభలో ఆపినంత మాత్రానా.. ప్రజాక్షేత్రంలో మమ్మల్ని ఆపలేరు' అని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.

## మరోమారు భగ్గుమన్న పసిడి ధర

మొదటిపేజీ తరువాయి..

దిల్లీలో గురువారం 10 గ్రాముల 99.9 శాతం స్వచ్ఛమైన పుత్తడి ధర రూ.600 పెరిగి రూ.89,450కి చేరింది. ఫిబ్రవరి 20న పసిడి ధర రూ.89,450గా నమోదైంది. మళ్లీ దాదాపు 20 రోజుల తర్వాత బంగారం ధర మళ్లీ అదే స్థాయికి చేరిందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అటు వెండి సైతం ఒక్క రోజులో కిలోకు వెయ్యి రూపాయలు మేర పెరిగింది. గత ట్రేడింగ్ సెషన్‌లో రూ.1,00,200గా ఉన్న వెండి ధర రూ.1,01,200కు చేరింది. ఇది ఐదు నెలల గరిష్ఠానికి సమానం. అంతర్జాతీయంగా చూస్తే బంగారం ఔన్సు ధర 2946 డాలర్లకు చేరింది. అమెరికాలో తాజాగా వెలువడిన ద్రవ్యోల్బణ గణాంకాలు పసిడి ధర పెరగడానికి కారణమయ్యాయి. అంచనాల కంటే తక్కువగా ద్రవ్యోల్బణం నమోదు కావడంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించేందుకు మార్గం సుగమం అవుతుంది. ఈ కారణంతోనే బంగారం వైపు పెట్టుబడులు మళ్లుతున్నాయని విశ్లేషకులు పేర్కొన్నారు.

## ఆమ్ ఆద్మీకి వరుస షాక్‌లు

మొదటిపేజీ తరువాయి..

జరిగిందనే ఆరోపణలపై మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ 2400 తరగతి గదుల నిర్మాణంలో స్పష్టమైన అవకతవకలు ఉన్నట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్(సీవీసీ) 2020 ఫిబ్రవరి 17న ఓ నివేదికలో పేర్కొంది. ఈ క్రమంలోనే 2022లో దిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ డైరెక్టరేట్ ఈ కుంభకోణం ఆరోపణలపై దర్యాప్తునకు సిఫారసు చేస్తూ ప్రధాన కార్యదర్శికి నివేదికను సమర్పించింది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ హయాంలో మంత్రులుగా ఉన్న వీరిద్దరిపైనా ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్లు సమాచారం. గతంలో మద్యం విధానం కేసులో సిసోదియా, మనీలాండరింగ్ కేసులో సత్యేందర్ జైన్ అరెస్టయ్యి ఆ తర్వాత బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే.

## 15నుంచి ఒంటిపూట బడులు

మొదటిపేజీ తరువాయి..

మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

మొదటిపేజీ తరువాయి..

బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ.. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు.

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

మొదటిపేజీ తరువాయి..

అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్‌లో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జైశంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్ కర్నూలు, భువనగిరి లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

మొదటిపేజీ తరువాయి..

కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తానెవరో తెలియ కుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్‌లోనూ తాను పడనన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదని.. అసెంబ్లీలో చర్చకు హాజరుకావాలన్నారు. డీలిమిటేషన్.. లిమిటేషన్ ఫర్ సౌత్ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. ఆయా అంశాలు సాధించుకురావాలనే ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు సాధించుకొని రావాలని తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. మిగతా రాష్ట్రాల కేంద్ర మంత్రులు వారి స్టేట్స్ కు కావాల్సినవి సాధించుకుంటున్నారని చెప్పారు. కిషన్ రెడ్డి మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాను ప్రధానిని ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన అడుగుతున్నానని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులపై విన్నవిస్తున్నట్టు చెప్పారు. మెట్రోకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపితే పనులు మొదలవుతాయని అన్నారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ చేంజర్ గా మారనుందని అన్నారు.

పదేండ్లలో కేసీఆర్ ఒక్క పాలసీ కూడా తేలేదని, తాను చేసినన్ని ఎవరూ చేయలేదని అన్నారు. నిరుద్యోగాన్ని 8.8 శాతం నుంచి 6.2శాతానికి తగ్గించగలిగానని అన్నారు. 2.2 లక్షల కోట్ల పెట్టుడులు తెలంగాణకి తెచ్చామని వివరించారు. పన్ను వసూళ్లు లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్ లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బిఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గవర్నర్ ప్రసంగానికి చర్చకు రావాలి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడించారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్?లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానేవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు రేవంత్. తెలంగాణ సీఎంగా ఉన్నా కాబట్టే రాష్ట్రంలో తనను ప్రశ్నిస్తున్నారని, అలాగే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారు కాబట్టే ఆయన్నీ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అంశాలపై ప్రశ్నిస్తున్నారని అన్నారు. మిగతా రాష్ట్రాల కేంద్రమంత్రులు వారివారి రాష్ట్రాలకు కావాల్సినవన్నీ సాధించుకుంటున్నారని, కానీ కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాను ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, తెలంగాణకు ప్రధాని ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో, మూసీ, కేంద్ర ప్రాజెక్టులు మాత్రమే అడుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. మెట్రోకి క్యాబినెట్ అనుమతి వస్తే పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. హైదారాబాద్ గేమ్ ఛేంజర్ మెట్రో అంటూ రేవంత్ చెప్పుకొచ్చారు. మేము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలతోపాటు పార్టీలో కీలకంగా పనిచేసిన వారికి ఇచ్చిన మాటను నిబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకేసారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చానన్నారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామన్నారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు. గాంధీ



కుటుంబంతో తనకు అనుబంధం అంతకు మించి ఉందని.. ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదన్నారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న నిర్మలా సీతారామన్ గతంలో తమిళనాడుకు మెట్రో ప్రకటనలో కీలక పాత్ర పోషించారన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణ రాష్ట్రం అంశాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేస్తామన్నారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిస్తే సరిపోతుందని.. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో ఏప్రిల్ నెలలో మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 60 దేశాల నుంచి అతిథులను ఆహ్వానిస్తున్నామన్నారు. దానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి అనుమతి కావాలని.. అందుకే విదేశాంగ శాఖ మంత్రిని కలుస్తున్నట్లు తెలిపారు. డీలిమిటేషన్ విధానంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీ వేశానన్నారు. దానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో అందరి అభిప్రాయాన్ని సేకరించి ఆ తర్వాత డీఎంకే మీటింగ్‌లో తమ వైఖరి చెప్తామన్నారు. పన్నులు వసూలులో దేశంలో మొదటి స్థానంలో తెలంగాణ ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోయినా, ప్రజలు ప్రాణాలు పోతున్నా బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**PUBLICATION**

That my clients/1. Bachewale Nageshwar Rao, S/o late. Gangaram, age 52 years, Occ: Govt. Employee, R/o H.No. 4-1-250 Ashok Raod Locality of Adilabad Town, Mandal & District Adilabad, 2. Smt. B. Pushpa, W/o Late. B. Pothanna (Khatri), age 63 years, Occ; household, R/o Laxma Reddy H.No. 4-3-74/1 Dwarka Nagar Adilabad, Dist. Adilabad, 3. B. Vijay W/o Late. B.Pothanna (Khatri), age 40 years, Occ; Business, R/o H.No. 4-3-74/1 Dwarka Nagar Adilabad, Dist Adilabad (TS), has filed a case in the court of Principal Junior Civil Judge Adilabad in respect of the Plot bearing No.18, admeasuring 45x30=1350 sft=150 sq.yrds=125 sq. meters, Municipal door No. 3-3-7/3/A1, vide assessment No. 1094009402, situated at Block No. (3) Ward No.(4) Tirpally (Panjesha) locality of Adilabad town, Dist. Adilabad, against 1) B. Mohan, S/o Late Gangaram, age 61 years, occ; RTC Driver, R/o H.No. 4-1-48/B Parkota Eshwar Tabol: House Parkotha (Qila) Locality of Adilabad Town, District Adilabad. 2. Dhondi Karuna @ Sharada W/o. Late Dhondi Vijay, age about 56 years, Occ; Household, R/o. H.No.2-3-9.Shanthi Nikethan Gally, Armoor Municipal, Armur, District Nizamabad. 3. B. Gangamani, W/o Late. B. Ramesh, age 56 years, Occ: ;household, R/o. Armoor, H.No. 1-1-53, Shashtri nagar near Sub Jail, Armoor mandal, District Nizamabad (TS). 4. B. Srinivas S/o Late B. Ramesh, age 37 years, Occ: Business, R/o, Armoor, H.No. 1-1-53, Shashtri Nagar near Sub Jail, Armoor Mandal, District Nizamabad (TS). 5. B. Anand, S/o Late B. Ramesh, age 35 years, Occ; Business, R/o, Armoor, H.No. 1-1-53, Shashtri Nagar near Sub Jail, Armoor Mandal, District Nizamabad (TS) 6. B. Vinod @ Chinnari S/o Late. B. Ramesh, age 33 years, Occ: Business, R/o, Armoor, h.No. 1-1-53, Shashtri Nagar near Sub Jail, Armoor Mandal, District Nizamabad (TS) 7. L. Ashok S/o Gangadhar, age 55 years, Occ; TSRTC Employee R/o H.No. 4-4-24/2/133, Rickshaw Colony, Adilabad, 8. L. Rajesh S/o Gangadhar, age 50 years, Occ: Driver, R/o, H.No.1-125/7/6, Armoor Mandal, District Nizamabad (TS), for Partition and separate possession of the above said properties and the case was numbered O.S. No. 31/2025. The above said property are the subject matter of the said suit and any sale transaction during pending disposal of suit amounts to lis-pendis. The said persons may try to alienate the said properties.

Therefore it is informed to the public at large not to purchase the above from the above said persons and inspite of this publication if anybody purchase the said house he will be purchasing the same at his own risk and the said transaction will not be binding on my client.

**Shaik Mansheer**
Advocate
R/o H.No. 2-2-72/1/1/1,
Musaddiq Heights,
Street Khanapur, Adilabad,
**8019198284**

## పాఠశాలల్లో ముందస్తు హోలీ వేడుకలు






**బోథ్, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మండల కేంద్రంలోని స్థానిక నాగభూషణం పాఠశాలలో గురువారం ముందస్తు హోలీ వేడుకలను సంబరంగా నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థులు కేరింతలతో ఉత్సాహంగా ఒకరికొకరురంగులు పులుముకుంటూ హోలీ ఆడారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ఉత్సాహోన్నిస్తూ వారితో పాటుగా హోలీని సంతోషాల కేలిగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు జీవితాలు సంతోషంగా రంగుల మాయంగానే ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రావుల శంకర్, నాగభూషణం ప్రిన్సిపల్, కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లని సేవకు సలామ్





**బోథ్, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త మీర్ ఇర్షాద్ అలీ అనే ముస్లిం యువకుడు దూర ప్రాంతాల ప్రయాణికుల దాహార్తిని తీర్చుడానికి గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇర్షాద్ అలీ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి పలు పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తుంటారని తెలిపారు. దీంతో ముందే ఎండుతున్న ఎండలు ను దృష్టిలో ఉంచుకొని వారి సౌకర్యార్థం తనకు తోచిన విధంగా కొంతవరకైనా దాహార్తిని తీర్చాలని ఉద్దేశంతో చిన్నపాటి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇలా ఏర్పాటు చేయడం పట్ల మండల ప్రజలు యువత ఆయన చల్లని సేవకు సలాం అంటూ అభినందించారు. ముఖ్యంగా సేవ ఏదైనా కానీ ఇలా సమాజం పట్ల కష్టాలను అర్థం చేసుకొని ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. అలాగే ఏదేమైనా ఇలాంటి కార్యక్రమాలతో మరింతమంది యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబెడ్కర్ విగ్రహం వద్ద నిరసనకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- సహచర ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌తో నిరసన తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి) :** బడ్జెట్ సమావేశాల్లో రైతుల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తు న్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని ఉద్దేశ పూర్వకంగా గొంతు నొక్కి అ సెంబ్లీ సెషన్ నుంచి సస్పెండ్ చేసినందుకు నిరసనగా బీఆర్ ఎ స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్, మాజీ మంత్రి హరీష్ రా వు, ఇతర సీనియర్ శాసన స భ్యులందరూ అంబెద్కర్ విగ్ర హం వద్ద నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాధవ్ స్పీకర్ తీరును ఖం డిస్తూ నిరసన తెలిపారు.

## ఇతరులకు ఇబ్బంది కలిగించ కుండా హోలీ పండుగను జరుపుకోవాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
- జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ పోస్టులు
- నదులు, వాగులు, చెరువు ల లో ఈ తరాని వారు వెళ్లకూడ దు
- ఇతరుల అనుమతి లేకుండా రంగులను పుయ్యరాదు
- వాహనం నడిపే క్రమంలో రం గులను వేయకూడదు
- తల్లిదండ్రులు తమ పిల్లల కద లికలపై జాగ్రత్తలు వహించాలి



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి) :** రేపు హోలీ పండుగ సందర్భం గా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తం గా యువత విద్యార్థులు ప్రజల కు సంబంధించి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పలు సూచనలు తెలియజ ేశారు. మొదటగా జిల్లా ప్రజలకు హోలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఇత రులకు ఇబ్బంది కలిగించ కుం డా పండుగను నిర్వహించు కో వాలని తెలిపారు. యువత, వి ద్యార్థులు మద్యం సేవించి వాహనాలను నడపకుండా తల్లి దండ్రులు జాగ్రత్తలు వహించా లని తెలిపారు. నదులు, వాగు లు, చెరువులలో ఈత రాని వారు వెళ్లకుండా ఉండడం శ్రే యస్కరమని తెలియజేశారు. వాహనాలు నడిపే వారిపై రం గులు చల్లుతూ ఇబ్బందులు కలిగించకూడదని తెలిపారు. ఇతరుల అనుమతి లేకుండా రంగులను పూ యరాదని సూ చించారు. జిల్లా వ్యాప్తంగా ప్ర త్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చె క్పోస్టను ఏర్పాటు చేసి మ ద్యం సేవించి వాహనాలు నడి పే వారిని నియంత్రించడం జ రుగుతుందని తెలిపారు. మైన ర్లకు వాహనాలు ఇచ్చిన తల్లి దండ్రులపై చట్టపరమైన చర్య లు తీసు కోబడతాయని తెలి యజేశారు. యువత రాష్ డ్రై వింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటివి చేయ కుండా తల్లిదండ్రులు గమనిం చాలని సూచించారు. సహజ సిద్ధమైన రంగులను ఉపయో గించడం శ్రేయస్కరమని తెలి యజేశారు.

## జనహిత అన్నపూర్ణ 320వ సారి అన్నదాన కార్యక్రమం

### తాడిశెట్టి మల్లేష్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా అన్నదానం





**బెల్లంపల్లి, మార్చి 13(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం గురువారం రోజున 320 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని దాతల కోరిక మేరకు 320 వ సారి దాత తాడిశెట్టి మల్లేష్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత తాడిశెట్టి సురేష్ మరియు కుటుంబ సభ్యులు జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ రక్షణకు ప్రతి ఒక్కరు సైనికుడై పనిచేయాలి







**వాంకిడి, మార్చ్ 13( ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి సమాజ రక్షణ కొరకు ప్రతి ఒక్కరూ సమతా సైనికై పనిచేయాలని భారతీయ బౌద్ధ మహా సభ (బిఎస్ఐ)జిల్లా అశోక్ మహుల్కార్ అన్నారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమత సైనిక్ 98వ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 13.మార్చ్ 1927 లో అంబేద్కర్ రక్షణ కోసం ఏర్పడిందని, ఇప్పుడు అది అణగారిన ప్రజల రక్షణ కొరకు ప్రత్యేక శిక్షణ తీసుకొని, ఆపద సమయంలో ఆదుకోవడానికి సిద్ధంగా ఉండే వారే సమతా సైనిక్ దళ్ సభ్యులని, అలాంటి వారికి దళిత సమాజ నిర్మించు కొవాలని అప్పుడే తమను తాము రక్షించుకోవాలని అన్నారు. సమాజంలోని స్థితిగతులను గతులను అధ్యయనం చేసి అందరిలో చైతన్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. మహిళ పై జరుగుతున్నా అన్యాయాలను, అత్యాచారాల నుండి విముక్తి కల్గించడానికి పనిచేయడానికి దళిత యువకులు తమకు తాము ఒక సైన్యాన్ని సిద్ధ చేసుకోవాలని, అప్పుడే దుండగుల దాడుల నుండి సమాజాన్ని రక్షిగలుగు తారని అన్నారు. యువత ముందుకు వచ్చి అందరిలో విద్యపై చైతన్యం కల్గించాలని పెర్గోన్నారు.

**ఘనంగా సమతా సైనిక్ దళ్ దినోత్సవం :** వాంకిడి మండల కేంద్రంలో గురువారం 98వ సమతా సైనిక్ దళ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నీ సర్వీస్ రోడ్డుపై మార్చ్ పాస్ట్ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు జయరాం, ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, సమాజ అధ్యక్షులు విలాస్ కొబ్రాగడే, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బౌద్ధ ఉపాశక్ పాండు జి, హిరీశం, శంకర్ తక్షాండే, విలాస్(ఖామన), విజయ్ ఉప్రే, రోషన్ ఉప్రే, రాంతెకే ప్రతాప్, దుర్గం మనోజ్, చింటూ, బలవంత్ ఉప్రే, దుర్గం ప్రశాంత్, శివాజీ చినార్కర్, దుర్గం, దీపక్, మహేష్, రమేష్, రాజేశ్వర్, దిలాజీ, జైపాల్, నాగ్సేన్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.





## సంఘటన జరిగిన తక్షణమే స్పందించాలి

### పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**బెల్లంపల్లి, మార్చి 13(ప్రజాజ్యోతి) :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిధిలో పని చేస్తున్న ఎస్ ఐ లతో రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., డిఐజి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... ప్రతి ఒక్క అధికారి మీ వ్యక్తిగత జీవితానికి మరియు మీ సిబ్బంది జీవితాలకు విలువనివ్వాలి. సిబ్బందితో మాట్లాడి దర్బార్ లాంటివి నిర్వహిస్తూ ఏదైనా సమస్యలు ఉంటే వారికి పెద్ద లాగా ఉండి పరిష్కరించాలి. క్రమశిక్షణ, నిబద్ధత తో కష్టపడి సరైన మార్గంలో విధులు నిర్వహించిన్నప్పుడు గుర్తింపు వస్తుంది తెలిపారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు త్వరితగదిగిన స్పందించి వ్యక్తిగతంగా సంఘటన ప్రాంతానికి వెళ్లాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్నట్లయితే విలువైన సమాచారం అనేది దొరుకుతుంది . మంచి పని అనేది ఒకేసారి చేయడం కాకుండా నిరంతరం కొనసాగించాలి. మనం చేసే మంచి పని భవిష్యత్తు తరాలు గుర్తించేలా చేయాలి. ఏదైనా మంచి పని చేసినప్పుడు రివార్డుతో అభినందించడం జరుగుతుందన్నారు మొట్టమొదటిగా స్వీయ రక్షణ పాటించాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఒంటరిగా వెళ్లకూడదు ఎవరైనా ఒకరు తోడుగా ఉండాలి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు పరిస్థితులకు అనుగుణంగా వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి. ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా సమయం వృధా చేయడం పెద్ద తప్పు అవుతుంది. మీ సంకల్ప, నిబద్ధత మీకు గౌరవాన్ని ఇస్తుంది.





## మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డిని కలిసిన ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కన్వీనర్ తుల అరుణ్ కుమార్

### నియోజకవర్గంలో రోడ్లు మం జూరు చేయాలని వినతి



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవ నాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని గురువారం హైద రాబాద్ లోని ఆయన నివాసం లో ఏఐసీసీ విచార్ విభాగ్ రా ష్ట్ర కన్వీనర్ తుల అరుణ్ కు మార్ కలిశారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గంలో రోడ్లను అభివృద్ధి చేయాలని, నూత నంగా రోడ్లు నిర్మించాలని కోరా రు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తుల అరుణ్ కుమార్ తెలిపారు.

**ప్రతిపాదనలు :** బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మా ణానికి నిధులు మంజూరు చే యాలని కోరగా, పాత తాలూ కా నియోజక వర్గం కేంద్రంగా ఉన్న బోథ్ లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను నిర్మించడానికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. నూతనంగా ఏర్పడిన సొనాల మండల కేం ద్రంలో బీటీ రోడ్డు నిర్మించాలని విన్నవించగా త్వరలోనే రోడ్డు కోసం నిధులు మంజూరు చేస్తా మని మంత్రి పేర్కొన్నారని తె లిపారు. నిర్మల్ జిల్లా మహ బూబ్ ఘాట్ నుండి ఓల్డ్ నేష నల్ హైవే-7 రోడ్డు వాంకిడి గ్రా మం మీదుగా నూతన హైవే వరకు రోడ్డు నిర్మాణానికి నిధు లు మంజూరుకు విన్నవించగా, రొడ్డును అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపినట్లు చెప్పారు.

ఇచ్చోడ మండల కేంద్రం నుం డి మాన్కాపూర్, నర్సాపూర్, చించోలి మీదుగా సిరిచెల్మ వర కు బీటీ రోడ్డు నిర్మంచాలని కోర డం జరిగిందని, అదిలాబాద్ నుండి తలైగూడ వరకు రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మం జూరు చేయాలని విన్నవించ డం జరిగిందని, గుడిహత్నూర్ నుండి ఉట్నూర్ వరకు రోడ్డు ను అభివృద్ధి చేయాలని కోర డం జరిగిందని ఆయన అన్నారు. వీటన్నింటికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

## ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



**బెల్లంపల్లి, మార్చి 13(ప్రజాజ్యోతి) :** ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ కోరారు. బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో బుధవారం రాత్రి ఆయన ట్రాఫిక్ వ్యవస్థను దగ్గరుండి పరిశీలించారు. పాత బస్టాండ్ నుంచి కాంట్రా వరకు వాహన పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా చూడాలని ఏసిపి రవికుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ దేవయ్య ఉన్నారు.

## సహజ రంగులతో హోలీ పండుగ జరుపుకోవాలని ర్యాలీ




**బెల్లంపల్లి, మార్చి 13(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సిలెన్సీ విద్యార్థులు హోలీ పండుగను సహజ రంగులతో జరుపుకోవాలని గురువారం ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి మార్కెట్ కాంటా చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ తీశారు. ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ సహజ రంగులతో హోలీ నిర్వహించుకోవాలని ఎలాంటి విఘాతం కలగదని తెలిపారు. విద్యార్థులు ర్యాలీలో ప్రకృతి, సహజ రంగుల గురించి నినాదాలు చేశారు.

## జక్కపల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభం



**బెల్లంపల్లి, మార్చి 13(ప్రజాజ్యోతి) :** వేమనపల్లి మండలంలోని జక్కపల్లి గ్రామంలో అభివృద్ధి పనులను గురువారం మాజీ జెడ్పిటిసి సంతోష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీలు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. రూ. 20 లక్షల ఎన్ఆర్ఆజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు అభివృద్ధి పనులను చేపట్టినట్లు వెల్లడించారు.

## నగదు రహిత లావ దేవీలు మరియు శ్రీ నిధి డిపాజిట్ పథకముపై అవగాహన





**జైనూర్ మార్చ్ 13 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యు మండల కేంద్రంలోని నాబార్డ్ వారి సౌజన్యంతో సహకార బ్యాంకు జైనూర్ వారి ఆధ్వర్యములో గురువారం రోజున పూల్లారా గ్రామపంచాయతీలో నాబార్డ్ ఎఫ్ఎల్సి లోక రాంరెడ్డి మాట్లాడుచు ప్రతి ఒక్కరికి బ్యాంకులో పొదుపు ఖాతా ఉండాలని అన్నారు ఈ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ నిధి డిపాజిట్ పథకము 400 లారోజులకు అన్ని బ్యాంకులకంటే అధిక వడ్డి 8.50 శాతము మరియు సీనియర్ సిటిజన్స్ 9 శాతము వడ్డి ఉంటుందని అనంతరం బంగారు ఆభరణములపై గ్రాముకు రూపాయలు 5900 ఇవ్వబడును మరియు నెల సారి వడ్డి 82 పైసలు మాత్రమే ఉంటుందని తెలిపారు ఈ సందర్భంలో మాట్లాడుతూ ఖాతాదరులు ఇట్టి సదా అవకాశాలను బ్యాంకు కథదారులు అందరు సద్వినియోగము చేసుకోవాలని కోరారు అనంతరం పి ఎం భీమా పథకాలపై అవగాహనా కల్పించారు అనంతరం సైబర్ నేరాలపై తీసుకోవలసిన జగ్రతాలను తెలియజేశారు ఈ ఖమ్మంలో కళాజాత వై రమేష్ రైతులందరికి అవగానా కల్పించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుదమేత యస్వంతరావు, ఎక్స్ ఎంపీటీసీ ఆత్రం మెంగరావు ఎక్స్ సర్పంచ్ పటేల్ ఆత్రం కర్ణు డైరెక్టర్ పిఏసిఎస్ కనక రమేష్ సెక్రటరీ పి ఎ సి ఎస్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు మహిళల పట్ల మర్యాదగా ఉండాలి

- సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకుందాం: పోలీస్ - కమీషనర్ అంబర్ కిశోర్ ఝా



**బెల్లంపల్లి, మార్చి 13(ప్రజాజ్యోతి) :** ఎదుటివారికి ఇబ్బంది కలిగించకుండ, మహిళల పట్ల మర్యాదగా ఉంటూ సంప్రదాయ పద్ధతుల్లో హోలి జరుపుకుందా మని రామగుండము పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిశోరే ఝా ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవా లని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హోలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు, వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని. హోలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు రామగుండము పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## పదవ బెటాలియన్‌ను సందర్శించిన అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్

- బెటాలియంలో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్ పార్కు
- బెటాలియంలో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకున్న అడిషనల్ డీజీపీ
- పదవ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్యతో భేటీ గద్వాల ఎస్పీ







**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి:13** అలంపూర్ నియోజకవర్గ ఎర్రవల్లి మండలకేంద్రంలో అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్ ఐపీఎస్ తెలంగాణ స్పెషల్ పోలీస్ వారు గురువారం రోజు 10వ బెటాలియన్ ను సందర్శించారు.బెటాలియన్ లో కుటుంబ సభ్యుల సంక్షేమం కొరకు నూతనంగా నిర్మించిన చిల్డ్రన్ పార్క్ ను మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను అడిషనల్ డిజిపి సంజయ్ కుమార్ జైన్ ఐపీఎస్ ప్రారంభించారు.గద్వాల ఎస్పీ టి.శ్రీనివాస రావు బెటాలియన్ కమాండెంట్ ఎన్ వి,సాంబయ్య ఇట్టి కార్యక్రమంలోపాల్గొన్నారుతదుపరి అడిషనల్ డీజీపీ బెటాలియన్ సిబ్బందితో ఇంటరాక్ట్ అవడం జరిగింది వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బెటాలియన్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కమాండెంట్ ఎన్.వి సాంబయ్యతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అడిషనల్ కమాండెంట్ ఎం జయరాజు,అసిస్టెంట్ కమాండెంట్‌లు నరేందర్ రెడ్డి, శ్రీనివాసులు,పాణి రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు వెంకటేశ్వర్లు, రాజారావు, రాజేష్, రమేష్ బాబు, శ్రీధర్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వడదెబ్బ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి13:**రానున్న తీవ్ర ఎండాకాలంలో వడదెబ్బ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ విసి హాల్లో వాతావరణం మార్పులు వేసవికాలం ఎండ తీవ్రత వడదెబ్బ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎండాకాలంలో ప్రతి ఒక్కరు ప్రయాణాలలో త్రాగునీరు వెంట తీసుకెళ్లాలన్నారు. ఎండ తగలకుండా తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని ఐఎండి సూచనలు పాటించాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు మహిళలు వృద్ధులు గర్భిణీలు ఎండ పట్ల తగు జాగ్రత్త వహించాలన్నారు. ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ ఉపయోగించాలని నిమ్మరసం మజ్జిగ పండ్ల రసాలు వంటి ఇంట్లో తయారు చేసిన పానీయాలు కొద్దిగా ఉప్పు కలిపి త్రాగాలన్నారు. పుచ్చకాయ, కర్బూజా, ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ, పాలకూర లేదా ఇతర స్థానికంగా లభించే పండ్లు కూరగాయలు వంటి అధిక నీటి పరిమాణం గల సీజనల్ పండ్లు కూరగాయలు తినాలన్నారు. సన్నని వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించాలని తలను కప్పుకోవాలని సూర్య రష్మి తగలకుండా గొడుగు టోపీ టవల్ వాడాలన్నారు. అనారోగ్యంగా భావిస్తే విపరీతమైన వేడి సమయంలో చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తాగాలి. వడదెబ్బ అనేది మెడికల్ ఎమర్జెన్సీ కావున అయోమయం గందరగోళం ఆందోళన చిరాకు మూర్ఛ లేదా కోమ వంటివి పెద్దలలో కలుగుతాయని,శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల వరకు ఉండి తలనొప్పి ఆందోళన,వికారం, వాంతులు, హృదయ స్పందన పెరగడం వంటివి కలుగుతాయన్నారు.కూలీలు పని ప్రదేశంలో చల్లని త్రాగునీటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు.కార్మికులు నేరుగా సూర్య రష్మికి గురికాకుండా జాగ్రత్త వహించాలన్నారు.కార్మికులకు కూలీలకు షెడ్డు ఏరియాలో ఏర్పాటు చేయాలన్నారు. మీ ఇంటిని చల్లగా ఉంచండి షెటర్లు లేదా చలువ పందిల్ల ను ఉపయోగించండి.రాత్రివేళ కిటికీలను తెరవాలి. పగటిపూట దిగువ అంతస్తుల లో ఉండడానికి ప్రయత్నించాలని శరీరాన్ని చల్లబరచటానికి ఫ్యాన్, తడి బట్టలను ఉపయోగించాలన్నారు.ముఖ్యంగా మధ్యాహ్నం 12 నుండి మూడు గంటల వరకు ఎండలో బయటకు రాకూడదనీ ఇలాంటి జాగ్రత్తలు వేసవిలో తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం దీనికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ గారిమా నరుల, డి. ఎం. హచ్. ఓ. సౌభాగ్య లక్ష్మి తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులయిన వేళ



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 13 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణా మండలం మురహరదొడ్డి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకోవడం జరిగింది. స్వయం పరిపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా పాత్రల్లో వ్యవహరించి తాము ఎంచుకున్న తరగతి గదిలలో పాఠశాలలో తమతో పాటు చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు అందరినీ ఆశ్చర్యపరిచే విధంగా ఆకర్షణీయమైన టి ఎల్ ఎం తో చక్కగా పాఠాలు బోధించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ గా శిరీష, డిప్యూటీ కలెక్టర్ గా బీరేంద్ర, జిల్లా విద్యాధికారిగా భరత్ మండల విద్యాధికారిగా అక్షయ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా శివశంకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ప్రజ్వల్ మరియు ఉపాధ్యాయులుగా భవాని, సింధు, రాధిక, రాజేశ్వరి, మీనాక్షి, లక్ష్మి, అంకిత, నందిత, మహేశ్వరి, నవీన్ పి.ఈ. టి. గా రాఘవేంద్ర వ్యవహరించారు. ,ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న,సీనియర్ ఉపాధ్యాయులు గుర్జాల నాగరాజు, జి. రమేష్, కె.నరేష్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు ఆర్.అజయ్, కుమారి, ఆకాంక్ష, గ్రామ పెద్దలు ప్రతాప్,బాబు తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనసున్న మీ సేవ పరశురాం



**వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం (ప్రజా జ్యోతి) 13** మార్చ్ చిన్నంబావి మండలంలో కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు మీసేవ జుర్రు పరుశురాం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్. పెన్ .పెన్సిల్ .స్కేల్ .ఎరేజర్. వంటి ఎక్సమ్ కు సంబంధించిన కిట్టును సొంత డబ్బులతో అందించి తన మంచి మనసును నిరూపించుకున్నాడు .అలాగే పదవ తరగతిలో ఎవరైతే ఈ పరీక్షలు మంచిగా రాసి 10/10 లేదా 9/9 మార్క్స్ పర్సంటేజ్ సాధించిన ఎంతమంది విద్యార్థులకైనా మూడువేల రూపాయలు బహుమతిగా అందిస్తానని ఈ సందర్భంగా మాట ఇచ్చారు.ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా అందరూ పరీక్షలు మంచిగా రాసి అందరూ 10/10 సాధించాలని కోరారు జిల్లాలో వెనకబడిన మండలం చిన్నంబావి కానీ చదువులో ముందుందని నిరూపించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులకు అందరికీ బెస్ట్ ఆఫ్ లక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల యువత అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు. సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్. శంకర్ .శీను .రమేష్, శ్రీమంతు దు. శివశంకర్. తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో ఒంటి పూట బడులు
## ఈనెల 15 తారీకు నుండి ప్రారంభం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి 13:** తెలంగాణ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రమంతటా ఒంటి పూట బడులు ఉత్తర్వులు జారీ ఈ నెల 15 తారీకు నుండి. ఉదయం 8 గంటల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు మరియు పదవ తరగతి పరీక్షలు సెంటర్ల పడిన స్కూళ్లలో మధ్యాహ్నం 1,గంట నుండి 5 గంటల వరకు ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం తెలపడం జరిగింది.

### మార్చి 19 లోపు రాజకీయ పార్టీల
## ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి13:**మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలం పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు.ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని,సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని అన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు.జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### గద్వాల జిల్లా ప్రజలందరికీ
## హెూళీ పండుగ శుభాకాంక్షలు



**గద్వాల(ప్రజాజ్యోతి) మర్చి 13:**జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి.ఎదుటివారిమనోభావాలు దెబ్బతినేలా ఇబ్బంది కలిగించవద్దు,ప్రతి ఒక్కరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల్ జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ భీమరాయుడు, అలంపూర్ కాంసెన్సీ రిపోర్టర్ గోపాల్, అలంపూర్ మండలం రిపోర్టర్ ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్




**బీబీనగర్ ప్రజాజ్యోతి మార్చి13:** బీబీనగర్ మండల కేంద్రంలోని రాఘవపురం నుండి ఎర్రబెట్టు తండా వయా బ్రాహ్మణపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రాఘవాపురం దగ్గర శంకుస్థాపన చేసిన రాఘవపురం నుండి ఎర్రబెట్టు తండా వరకు 7.25 కి.మీ నిర్మాణం పనులు ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటుచేసిన బోర్డు దగ్గర నిరసన వ్యక్తం చేశారు. 2023 మార్చి 23న పనులు ప్రారంభించి 2024 సెప్టెంబర్ 9 వరకు పూర్తిచేయాలని ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద మూడు కోట్ల 17 లక్షల 29 వేల రూపాయల నిధులతో పని చేస్తున్నట్టుగా బోర్డుపై ప్రదర్శించినారన్నారు. 2024 సెప్టెంబర్ 23 నుండి 2029 సెప్టెంబర్ 22 వరకు మెయింటెనెన్స్ కింద ఐదు సంవత్సరాల గాను 20 లక్షలు రూపాయలు ఖర్చు చేయనున్న ఇట్టి పనులను కోర్టుకు వెళ్లి కేసు వేసి పనులను దక్కించుకున్న శ్రీరాఘవేంద్ర కన్స్ట్రక్షన్స్ వాళ్ళు రెండేళ్లయినా పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ డివిజన్ కార్యనిర్వాక ఇంజనీర్ పర్యవేక్షణలో జరగాల్సిన పనులు ఎందుకు ఆగిపోయినాయో సమాధానం చెప్పాలని అన్నారు. అర్ధాంతరంగా పనులు ఆగిపోయిన ఇట్టి రోడ్డును స్థానిక ఎమ్మెల్యేను లక్ష్మీదేవిగూడెం ప్రజలు తీసుకెళ్లి చూయించినప్పటికీ నిర్మాణం పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం స్కీమ్ అయినప్పటికీ కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా అట్టి నిధులను వెంటనే రావట్టేందుకు స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు కృషి చేయాలన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ చేసిన కల్వర్టు పనులకు సుమారు 40 లక్షల రూపాయలు బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నట్టుగా తెలుస్తుందన్నారు. ఇట్టి రోడ్డు విషయంలో సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని వెంటనే పూర్తి చేయకపోతే భవిష్యత్తులో ఈ మూడు గ్రామాల ప్రజల తోటి పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, లక్ష్మీదేవిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ ధర్మ బస్వారెడ్డి, సీనియర్ నాయకులు మేకల బాలయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు మంద కిరణ్ కుమార్, దొడ్డి బాలయ్య, కొక్కలకొండ బిక్షపతి, బండి బాలకృష్ణ, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నల్లకుంట 21 వార్డులోని డ్రైనేజీ పై
## ఉన్న కల్వర్టు డ్యామేజ్ పై ఫిర్యాదు

**గద్వాల మార్చి 13 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంట 21 వార్డులో డ్రైనేజీ పై ఉన్న కల్వర్టు సగభాగం డ్యామేజ్ అయినది.మోటార్ సైకిల్,వివిధ వాహనాలు,సైకిళ్లు,సైకిళ్లపై స్కూలు పిల్లలకు ఇతర వాహనదారులకు ఈ యొక్క డ్రైనేజీ కల్వర్టు డ్యామేజ్ వలన ప్రయాణికులకు,ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది.కూలి పోయే ప్రమాదం ఉన్నందున పిల్లలకు కూడా ప్రమాదం జరిగే సూచనలు ఉన్నవని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ యొక్క డ్రైనేజీని పై ఉన్న కల్వర్టును పూర్తిగా నిర్మాణం చేయాలని కమిషనర్ దృష్టికి నల్లకుంట వీధి పెద్దలు,నల్లకుంట 21 వార్డు మాజీ కౌన్సిలర్ పులిపాటి వెంకటేశు,తదితరులు కోరారు.వీరితో పాటు వార్డు పెద్దలు,రైల్వే పాషా,మంగలి బుచ్చన్న, మ్యాదరి శేషన్న ,వాషీము,మోటార్ మెకానిక్,మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చి ఇట్టి కల్వర్టును త్వరలో పూర్తిగా నిర్మాణం చేయాలని కమిషనర్ ని కోరడం జరిగినది తెలిపారు.



### రాయికోడ్‌లో ఘనంగా
## స్వయం పరిపాలన దినోత్సవం

- విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి భోదన



**నర్వ మర్చి 13 ప్రజా జ్యోతి** నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామ యుపీఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు భోదించి పలువురిని ఆకట్టుకున్నారు. కలెక్టర్ సాయి గణేష్,డీఈఒ సందీప్ కుమార్,ఎంఈఓ జి మానస, కాంప్లెక్స్ హెచ్ఎం లోకేష్,హెచ్ఎం గా హర్షవర్ధన్ లు వ్యవహరించారు. పాఠాలు బోదించి ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల్ హెన్నా, ఉపధ్యాయినిలు రాధా, రాణి, నర్మద, కవిత విద్యావాలంటీర్లు వసీమా, ఎన్ నర్సింలు విద్యార్థులు విద్యార్థ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పెట్టివేత



భీమదేవరపల్లి, మార్చ్ 13 ప్రజా జ్యోతి : అక్రమంగా నిలువచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై సాయి బాబు తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు అక్రమంగా సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న ములకనూరు పోలీసులు. కొప్పూరు గ్రామము గంగిరెడ్డుల కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని బత్తుల రాజయ్య దగ్గర నుంచి 15 క్వింటాల రేషన్ బియ్యం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


## అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యమకారుడు సాతూరి వెంకన్నను పరామర్శ

- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు..



ఎల్కతుర్తి మార్చి 13 (ప్రజా జ్యోతి) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన దళిత,బహుజన,తొలి తరం ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుడు సాతూరి వెంకన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. గురువారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలకంటి దయాకర్, మేకల చేరాలు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం,సాతురి వెంకన్నను వారి స్వగృహంలో కలిసి 50 కేజీల బియ్యాన్ని అందజేసి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమకంటి దయాకర్ మాట్లాడుతూ. సాతురి వెంకన్న ఎమ్మార్పీఎస్ తొలితరం ఉద్యమకారుడిగా దళిత హక్కులు,సాధికారత కోసం సామాజిక,ఆర్థికంగా వెనుకబడిన మాదిగల కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగల సామాజిక న్యాయం కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొంటూనే, మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనేక ఉద్యమాల్లో పాల్గొని అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు.ఆయన చేసిన ఉద్యమాలు భావితరాలకు స్ఫూర్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలకంటి దయాకర్,మేకల చేరాలు,అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం,నియోజకవర్గ సెక్రటరీ గొర్రె థామస్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పిటిసిని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 13 ప్రజాజ్యోతి : వేలేరు మండల మాజీ జడ్పిటిసి చాడ సరితా రెడ్డి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసు కొని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వేలేరు లోని వారి స్వగృహానికి వెళ్లి సరిత రెడ్డి ని పరామర్శించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సరితారెడ్డి కి అధైర్య పడవద్దని భరోసా కల్పించిన ఎమ్మెల్యే తాను ఎల్లప్పుడూ అండగా ఉంటూ ఏ విధమైన సహాయ సహకారాలు అందించడానికి అయినా సిద్ధంగా ఉంటానని కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహజ రంగులతో పవిత్ర హోళి జరుపుదాం




మరిపెడ,మార్చి13(ప్రజాజ్యోతి) : పవిత్రమైన హోళి పర్వదినాన్ని సహజరంగులతో,పర్యావరణహితంగా జరుపుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు నందిగామ జనార్ధనా చారి పిలుపునిచ్చారు. గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులు,విద్యార్థులు అందరు ముందస్తు హోళి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జనార్ధనా చారి మాట్లాడుతు.. సురక్షితమైన,సహజమైన మరియు పర్యావరణ అనుకూల రంగులను ఉపయోగించడం వలన మన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, ప్రకృతిలోని ఔషధ గుణాలున్న పువ్వులు,ఆకులు,సహజ రంగులతో హోళి ఆడడం ఆరోగ్యకరమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీశైలం, నెహ్రూ, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, సారయ్య,సురేష్, జహెదా, బాబురావు, అనిత రాజకుమారి, సుధ, మంజుశ్రీలు పాల్గొన్నారు.

## ఇతరులకు ఇబ్బంది కలగకుండా హోలీ పండుగ వేడుకలు జరుపుకోవాలి

- రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి




రఘునాథపల్లి, మార్చి 13 ( ప్రజాజ్యోతి) : ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా హోలీ పండుగ వేడుకలను జరుపుకోవాలని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి కోరారు.గురువారం ఆయన మాట్లాడుతూ. హోలీ వేడుకల్లో సంప్రదాయ రంగులు వాడాలని పండుగలు సంతోషాన్ని నింపాలి కానీ విషాదాన్ని నింపకూడద అన్నారు. యువకులు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించవద్దని ఆయన అన్నారు. లోతైన చెరువులలో కుంటాల్లో ఈత కొట్టడానికి వెళ్లవద్దని ఆయన సూచించారు. రూరల్ పరిధిలోని రఘునాథపల్లి. లింగాల ఘనపూర్. చిల్పూర్ మండలం ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ముందే పసికట్టి.... నార్లు పోశారు.... నీరు వృధాగా వదిలేశారు....

- అధికారులకు ముడుపులు • రైతులకు మెడకు ఉరితాడు.. • అనే కథనాలతో హెచ్చరించిన ప్రజాజ్యోతి ప్రతినిధి
- రిజర్వాయర్ ను నీటితో నింపకుండా అడ్డుకుంటున్న డి ఈ • ఉన్న నీటిని కిందకి వదిలేసిన మత్స్యకారులు
- వెయ్యి ఫీట్లు బోరు వేసినా రాని చుక్కనీరు • గ్రామాల్లో చక్కర్లు కొడుతున్న బోరు బండ్లు
- ప్రశ్నించిన రైతుల పై కేసులు పెడతానంటు బెదిరిస్తున్న వైనం
- ఇరిగేషన్ డి ఈ రాజును విధులనుండి తొలగించాలి.. • ఆరోపిస్తున్న రిజర్వాయర్ ఆయకట్టు రైతులు


ప్రజాజ్యోతి
నార్లు పోశారు
నీరు వదిలేశారు


ప్రజాజ్యోతి
అధికారులకు ముడుపులు
రైతుల మెడకు ఉరితాడు

పర్వతగిరి, మార్చి 13 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని పంటల సాగునీటి కోసం రిజర్వాయర్ ను సుమారుగా 40 కోట్ల రూపాయల వ్యయంతో 0.25 టీఎంసీల నీటి సామర్థ్యంతో నిర్మించినప్పటికీ. ఇరిగేషన్ డీ ఈ రాజు వల్ల పంట పొలాలకు నీరందక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నా ఆయకట్టు రైతులు. వరంగల్ జిల్లాలోని డీ బీ ఎం 48 ఓటి పాయింట్ నుండి రిజర్వాయర్ కు నీటిని అందించకుండా డీ ఈ అడ్డుకుంటున్నారని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. ఎస్సారెస్పీ నుండి వచ్చే నీటిని రిజర్వాయర్ (పెద్ద చెరువుకు) ప్రభుత్వ ఆదేశాల మేరకు నీటిని అందించకుండా 4 %ప్త% కు, 2%ప్త, 1ఉ% ద్వారా ఇతర గ్రామాలకు నీరు అందించడం సరికాదని అడగగా ,అడిగిన వారిని,రైతుల పట్లడి ఈ దురుసుగా ప్రవర్తిస్తూ కేసులను పెట్టాల్సి వస్తుందని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ముడుపుల ముట్టడంతో రిజర్వాయర్లో నీటిని నిల్వ చేయడం వల్ల ఆయకట్టు పంట పొలాలు ఉప్పెనకు గురై భూసారం తగ్గుతుందని పొంతన లేని సమాధానాలు డీ ఈ చెప్తు న్నాడని. గత ప్రభుత్వంలో పర్యాటకం కోసం నిండుకుండలా ఉన్న రిజర్వాయర్, ప్రస్తుతం పంట పొలాల సాగు కోసం ఎందుకు నింపడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. చేపల వేట దారుల, చెరువు ముందు ఉన్న పంట పొలాల రైతుల నుండి ముడుపులు అందడంతో డి ఈ నీచమైన చర్యల వల్ల ఆయకట్టు రైతులు చేతికి అందిన పంట ఎండిపోయే పరిస్థితికి, భూగర్భ జలాలు తగ్గడంతో బోర్లు బావులు ఎండిపోతు న్నాయని తెలిపారు. తాద్వారా సుమారుగా 500 ఎకరాలు వరి పంట నష్టపోయే ప్రమాదం నెలకొందని. అటువంటి పరిస్థితి వస్తే మాకు చావే శరణ్యమంటూ. తక్షణమే నీటిని విడుదల చేయడంతో పాటు, డీ ఈ ని విధులనుండి తొలగించాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు.



**రిజర్వాయర్ లో నీరు ఉంటే ఈ పరిస్థితులు వచ్చేవి కావు : భూగర్భజలాలు** అడుగంటి పొలాలు ఎండిపోతున్నాయి. సాగునీళ్లు అందక బీటలు వారుతున్న పంట లను చూసిన రైతులకు కన్నీళ్లే దిక్కవుతు న్నాయి. రిజర్వాయర్లలో ఉన్న నీళ్లను మత్స్య కారుల స్వార్థం కోసం వృధాగా వదిలేశారు. ఎస్సారెస్పీ కెనాల్ నుండి పర్వతగిరి (పెద్దచెరువు) రిజర్వాయర్లోకి నీరు వదిలితే, రిజర్వాయర్ నుండి నీరు విడుదల చేస్తే దిగువన ఉన్న దౌలత్ నగర్ చెరువు, కొచ్చేరువు, అవ్వగారి చెరువు, పొలుకమ్మ చెరువు, ఆవకుంటా, కల్లెడ పెద్ద చెరువులు నిండి ఆయా చెరువుల ఆయకట్టు పొలాలు పంటలు పండేవి, రిజర్వాయర్ లోకి నీళ్లు విడుదల చేయకపోవడంతో ఇన్ని చెరువులకు నీళ్లు రాక ఎండిపోయి వరి చేలల్లోకి పశువులను మేత వదలాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా పర్వతగిరి మండలంతో పాటు చాలాచోట్ల 500 ఫీట్ల వరకు బోర్లు వేసినా నీళ్లు రాని దుస్థితి నెలకొంది. పచ్చగా మారి కోనసీమను తలపించ వలసిన పంట పొలాలు ఎండిపోతున్నాయి. మళ్లీ ఎన్నటి రోజులే దాపురించాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.


ప్రజాజ్యోతి
రిజర్వాయర్ సందర్శన.. అధికారులకు చురకలు..

# వర్గీకరణ అయ్యేవరకు నియమకాలు ఆపాలి

- ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఆమీన్
- ఎమ్మార్పీఎస్ చేస్తున్న నిరసనకు సంపూర్ణ మద్దతు • రేవంత్ రెడ్డి నియామకాలను ఆపే వరకు మా ఉద్యమం ఆగదు
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ



భూపాలపల్లి బ్యూరో మార్చి 13 (ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ చేస్తున్న నిరాహార దీక్షలకు ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ 59 కులాలకు సమన్యాయం జరిగే వరకు నియామకాలు ఆపి వర్గీకరణను సంపూర్ణంగా అమలుపరిచి నియామకాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్గీకరణ పై పూణ సమీక్షించి నియామకాలను నిలిపి వెయ్యాలని ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ మాదిగల చిరకాల వాంఛ వర్గీకరణ ఆ వర్గీకరణ ఫలితాలు దక్కకుండా కేవలం మాల సామాజిక వర్గానికి తలవంచి వారి యొక్క మెప్పుకోసం ఉన్నతమైన పోస్టులను భర్తీ చేయడం తద్వారా మాలవర్గ నాయకులకు మేలు చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూనుకున్నదని ఈ ధోరణి మానుకొని వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ముజ్జు మండల ఉపాధ్యక్షులు అహ్మద్ ,మండల కోశాధికారి ఖమర్ పాషా, మాదిగ యువసేన మండల అధ్యక్షుడు మంతెన రవితేజ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు వేమునూరి జక్కయ్య,చకినారపు చందు కన్నూరి గట్టయ్య, బెల్లంపల్లి మల్లేష్, మోతే సమ్మయ్య, నేరెళ్ల జయకర్ ,లింగాల ప్రభు కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






వరంగల్ బ్యూరో, మార్చి 13 (ప్రజాజ్యోతి) : మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తురక కాశీ'లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

- టికెఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి

ఆత్మకూరు, మార్చి 13 (ప్రజాజ్యోతి) : ముస్లిం తెగలలో అత్యంత వెనుకబడి పేదరికంలో మగ్గుతున్న తురక కాశోళ్ల అభివృద్ధికై ప్రత్యేక నిధి కేటాయించాలని తుర్కకాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. ముస్లిం తెగల లోని అత్యంత వెనుకబడిన తెగ తురక కాశోల్లు వీరు బండలు కొట్టడమే చేతి వృత్తినే నమ్ముకుని లక్షల కుటుంబాలు ఆర్థికంగా, విద్య, వైద్యం, రాజకీయ, సామాజిక న్యాయం అందకా దుర్భరమైన స్థితిలో జీవనం కొనసాగిస్తున్నాం. తమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించి రానున్న బడ్జెట్ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు అందరూ చర్చించి తమ అభివృద్ధికై రూ. 1000 కోట్లు ప్రత్యేక నిధి కేటాయించి ఆర్థికపరమైన సాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన మాజీ జెడ్పి చైర్మన్ సుధీర్





భీమదేవరపల్లి, మార్చ్ 13 ప్రజా జ్యోతి : గత నాలుగు రోజులుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరాహార దీక్షలకు ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలిపిన మాజీ జెడ్పి చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్. గురువారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎస్సీ వర్గీకరణ నిరసన నాలుగవ రోజు కొనసాగుతుంది. ఎస్సీ వర్గీకరణ చట్టం చేస్తామని ఒకవైపు చెప్తూ వర్గీకరణ లేకుండా పరీక్ష ఫలితాలు విడుదల చెయ్యడమంటే మాదిగలను మోసం చెయ్యడమేనని మాజీ జెడ్పి చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఫలితాల విడుదలను విరమించుకొని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎంఆర్పిఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, రేణిగుంట్ల బిక్షపతి, మండల సురేందర్, మాడుగుల అశోక్, చిరంజీవి, శనిగరం సదానందం, ఎదలాపురం సంపత్ తదిరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకుందాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్






భీముడు దేవరపల్లి మార్చి 13 ప్రజా జ్యోతి : సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పలు ఆదేశాలు జారీ చేసినట్లు ముల్కనూర్ ఎస్సై సాయి బాబు, వంగర ఎస్సై దివ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హోలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్ళాసి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు, వాహనా లపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని. హోలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధి కారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు అన్నారు.

## ఎస్ ఆర్ కే స్కూల్లో ముందస్తు హోళి వేడుకలు






భీమదేవరపల్లి మార్చ్ 13 ప్రజా జ్యోతి : ముందస్తు హోలీ సంబరాలు మండలంలోని ముల్కనూర్ గ్రామంలోని ఎస్ ఆర్ కె ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా ఆనందోత్స వాల నడుమ హోలీ సంబరాలు గురువారం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందం వ్యక్తం చేశారు. సప్తవర్ణాల వేడుక హోలీని చిన్నా పెద్దా తేడాలేకుండా రంగులు చేతపట్టుకొని ఒకరిపై ఒకరు చల్లుకునున్నారు. పాటలు పాడుతూ, ఆటలాడుతూ, నృత్యాలు చేస్తూ జరుపుకున్నారు. కాగా, కెమికల్ కలర్స్ కు బదులు సహజ సిద్ధ రంగులు వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు కవిత, మహేశ్వరి, శృతి, అస్మ, లావణ్య, జి. అశ్విని, ప్రవలిక, రామకృష్ణ, ఏ. అశ్విని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి చేయడమే బిజెపి లక్ష్యం

- మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్





ఎల్కతుర్తి మార్చి 13 (ప్రజా జ్యోతి) : ఎల్కతుర్తి మండలం దామెర మరియు పేంచికలపేట్ గ్రామంలో స్పెషల్ గ్రాండ్స్ లి నిధుల నుండి కొత్త సీసీ రోడ్డు నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ప్రారంభోత్సవం చేసి కొబ్బరికాయ కొట్టి ఈ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ. ప్రతి గ్రామములో సీసీ రోడ్లు మరియు సైడ్ కాలువకు నిర్మించి గ్రామాల అభివృద్ధి చేయడమే బీజేపీ లక్ష్యం అని గ్రామాలు అభి వృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామాలలో సమస్యలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామాలను అభివృద్ధి చెందే దిశగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని తెలిపారు ఈ నిధుల విడుదలకు తోడ్పడిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముష్కే వెంకటేష్ యాదవ్, జనగాని కిష్టయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, మాజీ సర్పంచ్ సామల సురేష్ రెడ్డి, కోడెం రమేష్ ,వంగ రమేష్, సుకినే సుధాకర్ రావు, ఉడుత సూర్యనారాయణ, ఠాగూర్ శ్యాంసింగ్, ఎడ్ల రగోతం రెడ్డి, కొమ్మిడి లచ్చిరెడ్డి, ఆవుల రాజు, బొక్కలపాటి కుమారస్వామి, గొర్రె అరవింద్ ,దాసరి తేజ, తదితరులు పాల్గొన్నారు

## సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి

### మండల ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు
### సీఐ శ్రీను నాయక్, ఎస్సై క్రాంతి కుమార్

తుంగతుర్తి, మార్చి 13,(ప్రజా జ్యోతి)





మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో సహజసిద్ధమైన రంగులతో హెూలీ పండుగ జరుపుకోవాలని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్, ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు. మండల ప్రజలకు, యువకులకు, మహిళలకు, పిల్లలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దని,సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని కోరారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లోద్దని సూచించారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## మండల ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి, మార్చి 13,(ప్రజా జ్యోతి):



మండల ప్రజలకు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న హెూలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ...ప్రేమ, ఆప్యాయత, సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఈ పండగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సహజ సిద్ధమైన రంగులతో, సంప్రదాయ పద్ధతులతో సంతోషంగా హెూలీ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మండల సామెల్ సారథ్యంలో మండల వ్యాప్తంగా అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఫలాలు అందరి కుటుంబాల్లో సప్త వర్ణ రంగుల శోభను నింపుతాయని అభిప్రాయపడ్డారు.

## బయోచార్ తయారీకి వినియోగించే యంత్ర పరికరాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 13(ప్రజాజ్యోతి ప్రతినిధి): పంట వ్యర్థాలను వృధాగా పారేయకుండా దానితో జీవబొగ్గు (బయోచర్) ను ఉత్పత్తి చేసి తిరిగి పొలంలో వేసినట్లైతే కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, చెరువు అన్నారంలో పంట వ్యర్థాలతో తయారు చేస్తున్న బయోచార్ సంస్థ "తపోవనం బయోచార్" ఫ్యాక్టరీ ని సందర్శించారు. బయోచార్ అనేది పంట వ్యర్థాలైన సహజ వనరుల ద్వారా వచ్చేది. దీని ద్వారా నాణ్యమైన పంటలు పండించడం లో, మట్టి నాణ్యత పెంచడంలో ఎంతగానో ఉపయోగకరమైన ఒక పదార్థం. దీనిని జీవబొగ్గు అని కూడా అంటారు. ఆక్సిజన్ లేకుండా పత్తి కట్టెను, వరి గడ్డిని, అలాగే ఇతర పంట వ్యర్థాలను వేడి చేసి కట్టెలో సేంద్రియ కర్బనం నిలువ చేయడం ద్వారా బయోచార్ అనేది తయారవుతుంది. నల్గొండ ప్రాంతంలోని పొలాలలో ప్రస్తుతం కర్బనం 0.3 శాతం కంటే ఎక్కువగా లేదు. దీనిని ఒక శాథానికి పెంచడం వల్ల వ్యవసాయంలో నాణ్యమైన, అధిక దిగుబడులు సాధ్యమవుతాయి. చాలామంది రైతులు ప్రత్యేకించి పత్తి రైతులు పంట కోసిన అనంతరం మిగిలిపోయిన పత్తి కట్టెలను అక్కడికక్కడే కాల్చి వేస్తున్నారు.



దీనివల్ల వాయు కాలుష్యంతో పాటు, విలువైన సహజ వనరు వృధా అవుతుంది. ఇలా వృధా కాకుండా బయోచర్ సంస్థ వాటిని సేకరించి ప్రాసెసింగ్ ద్వారా బయోచార్ (జీవ బొగ్గు)గా మార్చి తిరిగి రైతులకు ఇవ్వడం జరుగుతుంది. దీనిని మట్టిలో వేస్తే మట్టిలోని లోపాలను పూరించేందుకు ఇది ఎంతగానో సహాయపడుతుంది. అంతేకాక నీటి నిల్వలను మెరుగుపరచడం, సాగునీటి వినియోగం తగ్గించడం, మొక్కల వేరు వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచి రోగాలను సైతం తగ్గిస్తుంది. అలాగే రసాయన ఎరువుల అవసరాన్ని కూడా తగ్గించి రైతులకు ఖర్చులను తగ్గిస్తుంది. ఒక వేళ పత్తి కట్టెను కాల్చినట్లైతే వాయు కాలుష్యం పెరగడమే కాకుండా, దీనివల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్త కట్టంగూర్ మండలం చెరువు అన్నారం శివారులో తపోవనం బయోచార్ పేరున ఫ్యాక్టరీ ని ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా రైతుల నుంచి పంట వ్యర్థాలను సేకరించి బయో చార్ గా మార్చి తిరిగి వారి పంట పొలాల్లో వేసుకునేందుకు ఉచితంగా ఈ సంస్థ అందజేస్తున్నది. పర్యావరణాన్ని కాపాడుతున్నందుకుగాను కాలుష్య నివారణకు తోడ్పాటు చేస్తున్నందుకు ఈ సంస్థకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సహకారం ఉంటుంది. ఈ విషయంపై అవగాహన కోసం జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పరిశ్రమల అధికారి కోటేశ్వరరావు తోపాటు, కట్టంగూరు రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య లిమిటెడ్ స్థాపకులు, మాజీ శాసనసభ్యులు నరసింహారెడ్డిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వ్యవసాయ పంట పొలాల వ్యర్థాల సేకరణ, తదితర వివరాలన్నింటిని సంస్థ ప్రతినిధుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై రైతులకు అవగాహన కలిగించినట్లయితే పంట వ్యర్థాలను వృధా చేయకుండా బయోచార్ ద్వారా తిరిగి పంట పొలాలకు వినియోగించుకోవచ్చని, దీనిద్వారా కాలుష్య నివారణతో పాటు, భూమి నాణ్యత పెరిగి ఎక్కువ పంటలు, అధిక దిగుబడి రావడానికి అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున రైతుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. పంట పొలాల వ్యర్థాల ద్వారా వచ్చే బయో చార్, పంట పొలాలపై వినియోగం, తదితర అంశాలను బయోచార్ తయారీకి వినియోగించే యంత్ర పరికరాలు అన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,కట్టంగూర్ తహసిల్దార్ మధు, వ్యవసాయ అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# సాగు నీరిచ్చి రైతులను ఆదుకోవాలి

### ఎండిన వరికి ఎకరాకు రూ.25 వేలు పరిహారం ఇవ్వాలి
### రైతు బిడ్డగా చెప్పుకునే ఎమ్మెల్యే ఎండుతున్న పంట పొలాలను కాపాడాలి
### బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల ధర్నా

తుంగతుర్తి, మార్చి 13,(ప్రజా జ్యోతి)
సాగు నీరిచ్చి రైతులను ఆదుకోవాలి ఎస్సారెస్పీ కాల్వలకు నీళ్లు ఇచ్చి ప్రభుత్వం ఎండుతున్న పంటలను కాపాడాలని రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గురువారం ఎండిన వరి పంటలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు , రైతులతో కలిసి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ...ఇప్పటికే దెబ్బతిన్న వరి పంటకు సంబంధించి రైతులకు ఎకరాకు రూ.25 వేలు పరిహారం ఇవ్వాలని కోరారు.సన్నధాన్యం పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 నేటికీ పూర్తి స్థాయిలో అందలేదన్నారు.
ఎస్సారెస్పీ కాల్వల ద్వారా సాగునీరు అందించి ఎండుతున్న పంటలను కాపాడాలని కోరారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ... ఎస్సారెస్పీ కాలువను నమ్ముకొని వరి పంట సాగు చేస్తే నీరు లేకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ రైతు కుటుంబం నుంచి వచ్చాడని, రైతుల కష్టాలు కూడా ఎమ్మెల్యేకు తెలుసు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఎండుతున్న పొలాల పరిస్థితిని వివరించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ ను



అని వెంటనే సాగు నీరును రప్పించి ఈ ప్రాంతంలోని ఉండే పంటలను కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేశారు. రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గాజుల యాదగిరి, దొంగరి శ్రీనివాస్, గోపగాని రమేష్, పల్లె రాములు, మట్టిపల్లి వెంకట్, కడారి దాసు, ప్రవీణ్, పోతరాజు, శేఖర్, సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండుతున్న పట్టదా...?

### వందల ఎకరాల్లో వరి పంట వాడు ముఖం
### వారాబంది విధానాన్ని రద్దుచేసి నిరంతరాయంగా నీటిని విడుదల చేయాలి
### పంటలు కాపాడాలంటూ బిజెపి పార్టీ ఆందోళన

తుంగతుర్తి, మార్చి 13,(ప్రజా జ్యోతి)
సాగునీరందక పంటలు ఎండిపోతున్న, రైతన్న కంటతడి పెడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ కు ఏమాత్రం పట్టింపు లేదని బిజెపి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా ధ్వజమెత్తారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఎస్సారెస్పీ కాలువలకు నీటిని విడుదల చేయాలని బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి ప్రధాన అర్వదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ... వారబంది విధానం కాకుండా రోజు నీటిని విడుదల చేయాలన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం అమలు చేయకుండా అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని మండిపడ్డారు. మండలంలో వందలాది ఎకరాల్లో నీరందక పంట నాశనమైందని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రభుత్వ పథకాలు ఆచరణలో ఫెయిల్ అయ్యాయని,రైతుల సంక్షేమం కోసం ప్రకటించిన పథకాలు చేతులు కాల్చేలా మారాయని,పరిహారం లేకపోవడంతో నష్టపోయిన రైతులకు ఎలాంటి భరోసా ఇవ్వకుండా ప్రభుత్వం మౌనం వహిస్తోందన్నారు.ఇప్పటికైనా కాలువల ద్వారా నీటి విడుదల వెంటనే చేపట్టాలని, ఎండిపోయిన పంటలను తక్షణమే సర్వే చేసి,ప్రభుత్వ సహాయం అందించాలని కోరారు.కష్టాల్లో ఉన్న రైతులకు రుణమాఫీ ప్రకటించాలని,నష్టపోయిన రైతులకు తక్షణం నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు.లేని యెడల భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమని హెచ్చరించారు.రైతుల హక్కుల కోసం పోరాడుతూ,వారి సమస్యలను అధికారులకు,ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగరాజు,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల నరసింహారెడ్డి,



గాజుల మహేందర్,గుండగాని అంజయ్య, కత్తుల నరేష్,రైతు కమిటీ అధ్యక్షుడు గుండగాని నరసయ్య,గుండ్ల సత్యనారాయణ, మల్లయ్య, చిర్ర దిలీప్, పుల్లూరు యాకమల్లు, బొజ్జ మల్లయ్య, ఉప్పుల లింగయ్య, రఫీక్ , యాదగిరి, సాయి కృష్ణ, శ్రీనివాస్, సక్రు నాయక్, లింగస్వామి, మహేష్, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన

### ప్రిన్సిపాల్ డా,జె.ప్రసన్న కుమారి

గరిడేపల్లి,మార్చి 13(ప్రజా జ్యోతి):
అగ్ని ప్రమాదాల నియంత్రణ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని





ప్రిన్సిపాల్ డా,జె. ప్రసన్న కుమారి అన్నారు గురువారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ నందు ప్రసన్న కుమారి సూచనల మేరకు హుజూర్ నగర్ అగ్నిమాపక శాఖ వారితో అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల సమయంలో ఎలా వ్యవహరించాలో విద్యార్థులకు వివరించారు.నిర్లక్ష్యంగా పొగతాగటం,విద్యుత్ షార్ట్ సర్క్యూట్,వంట గ్యాస్ లీకేజీ ల వల్ల ప్రమాదాలు జరుగుతాయన్నారు.ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి పడకుండా,నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.అగ్నిప్రమాదం జరిగినప్పుడు అందుబాటులో ఉన్న పరికరాలను ఎలా వినియోగించాలో విద్యార్థులచే స్వయంగా డ్రిల్ చేయించారు. అలాగే అగ్నిని నియంత్రించడం తమను కాపాడుకోవడంతో పాటు,ఇతరులను రక్షించడంపై మాక్‌డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఏదైనా అగ్నిమాపక అత్యవసర పరిస్థితిలో అప్రమత్తంగా మరియు బాధ్యతాయుతంగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను కూడా ఈ కార్యక్రమం నొక్కి చెప్పింది. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది రవి బాబు,ప్రశాంత్, నాగేష్,డిఓపి నరసింహారావు, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల లో చదివే నిరుపేద విద్యార్థి నులకు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారి ఆధ్వర్యంలో 15 ఉచిత సైకిళ్ల పంపిణీ

భువనగిరి,మార్చ్ 13 (ప్రజాజ్యోతి)
రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో



భువనగిరి,పట్టణంలో ని గర్ల్స్,హై స్కూల్ ,గంజ్ హై స్కూల్,భాగయత్ హై స్కూల్, మరియు,ఇతర ప్రభుత్వ పాఠశాలలో,చదివే నిరుపేద విద్యార్థులకు, డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి సౌజన్యంతో 7,8,9,10వ తరగతి విద్యార్థి నులకు,15 సైకిళ్ళను, ఉచితంగా పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు హనీఫ్ మెమన్ ఆధ్వర్యంలో పంపిణీ చేసారు.ఈ సందర్భంగా,ఆయనమాట్లాడుతూ గత అనేక సంవత్స రాల,నుండి రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ద్వారా ప్రభుత్వ పాఠశాల లొ చదువుకునే నిరుపేద విద్యార్థులకు ఉచితంగా సహాయ,సహకారాలు అందిస్తున్నామని ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థి



నులు కష్టపడి కాకుండ ఇష్టపడి బాగ చదువుకొని ఉన్నత ఉద్యోగాల్లో స్థిర పడాలని అన్నారు.రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ పేద ప్రజలకు విద్యార్థుల కు సేవలు అందిస్తూనే ఉంటుందని తెలిపారు.అలాగే నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ విద్యార్థులు దూర ప్రాంతాల నుండి,పాఠశాలలకు వస్తున్న క్రమంలొ అనేక ఇబ్బందులకు గురవుతున్నా రని రోటరీ క్లబ్ అధ్యక్షులు హనీఫ్ కి తెలిపిన వెంటనే స్పందించి,ఎంపల్లి బుచ్చి రెడ్డి సౌజన్యంతో మానవతా,దృక్పథంతో విద్యార్థినులకు సైకిళ్లు అందజేశరని వారికి ప్రత్యేక, ధన్యవాదములు తెలిపారు.అదే విధంగా పాఠశాల ప్రధాన,ఉపాధ్యా యులు సీ హెచ్,నర్సింహులు మాట్లాడుతూ పేద విద్యార్థి నులకు వేల రూ.విలువ చేసే సైకిళ్లు అందజేయడం నిజంగా సంతోషకరమైన విషయమని అన్నారు.అదే విధంగా రోటరీ క్లబ్ చేసే సేవ కార్యక మాలు పేద ప్రజలకు విద్యార్థులకు ఎంతగానో ఉపయో గపడ తాయని అన్నారు.ఇటువంటి సేవ కార్యక్రమాలు మున్ముందు ఇంకా చేయాలనీ ఆకాంక్షిం చారు.అలాగే మాజీ అధ్యక్షులు పక్కీర్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ భువనగిరి వారు నిరు పేద విద్యా ర్థులకు ప్రజలకు అందించే ఉచిత సేవలను అందరు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రో,క్లబ్ కోశాధికారి,గుమ్ముల మల్లేష్ ఉపాధ్యాయులు ఖాలేదా ఫాతిమా రేణుక,సబితా,జాన్సీ రజిత,శైలజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025

### క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి
### జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యతిదిగా జిల్లా కలెక్టర్ పాల్గొని స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభం

నల్గొండ మార్చి 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):
నల్లగొండ జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్




మీట్-2025 జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్యతిదిగా పాల్గొని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ప్రారంభించి, జిల్లా పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు. అనంతరం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఫ్లాగ్ ను ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పాఠశాలల సందర్శనకు వెళ్ళినప్పుడు బందోబస్తుగా వచ్చిన పోలీస్ అధికారులు సిబ్బందిని చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పోలీస్ అంటేనే ఒత్తిడి తో కూడుకున్న ఉద్యోగం అని అన్నారు.పోలీస్ శాఖ లో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది శారీరక స్ఫూర్తితో పాటు మానసికంగా అలర్ట్ కావాలని అందుకోసం క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల ద్వారా సమతుల్యమైన శారీరక మానసిక అభివృద్ధి పొందుతుందని అన్నారు. పోలీస్ శాఖ కు టీమ్ స్పిరిట్ చాలా ముఖ్యమన్నారు. నిత్యం విధినిర్వహణలో ఒత్తిడిలో ఉండే పోలీస్ శాఖలో పనిచేస్తున్న వారికి ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా మంచి మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. తమకు అవసరమైన విషయాలను కూడా పోలీస్ శాఖ లోని ముఖ్యమైన విభాగాల నుంచి సమాచారం తెప్పించుకుని దానికి అనుగుణంగా ప్రణాళికతో పనిచేస్తామన్నారు. క్రీడాకారులు ఈ స్పోర్ట్స్ మీట్లో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా






ఎస్పి శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే అధికారులకు మరియు సిబ్బందికి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయి ఇవి నిత్యజీవితంలో భాగంగా చేసుకొంటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలిగి ఉంటుందని ఇవి ముఖ్యంగా పోలీసు శాఖలో వివిధ డ్యూటీలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఎంతగానో దోహదపడతాయి అన్నారు. ఆటలలో గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్ట్స్ స్పిరిట్ తో ఆడాలని అన్నారు. జీవితంలో ఎన్నో ఆటుపోట్లు వస్తాయని వాటిని తట్టుకునేందుకు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు ఓటమిని అంగీకరించి భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లి వాటిని అధిగమించేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్లో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని జీవితాంతం ఇదే ఫిట్నెస్ను కొనసాగించాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది ఆరోగ్యం కోసమే గేమ్స్ తో పాటు పరేడ్, జిమ్ లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నమన్నారు. ప్రతి ఒక్కరికీ స్పోర్ట్స్ లైఫ్ స్టైల్ గా ఉండాలని ఏంచుకోవాలని అన్నారు. ఈ పోటీలలో నల్లగొండ, మిర్యాలగూడ,దేవరకొండ డివిజన్ల తోపాటు నల్లగొండ ఏ.ఆర్ విభాగం జట్లు కూడా ప్రాతినిధ్యం వహించాయి. సుమారు 300 మంది అధికారులు సిబ్బంది ఈ పోటీలలో పాల్గొనున్నారు. క్రీడలు మూడు రోజులపాటు జరగనున్న ఈ స్పోర్ట్స్ మీట్లో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, షాట్ పుట్ తదితర క్రీడాంశాలలో పోటీలను నిర్వహిస్తున్నానారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి మౌనిక ఐపీఎస్,ఎస్బి డీఎస్పీ రమేష్, డిటిసి డీఎస్పీ విఠల్ రెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సిఐలు,ఆర్.ఐ,యస్. ఐలు, ఆర్.యస్.ఐలు,వ్యాయామ ఉపాధ్యాయులు మరియు పోలీసు క్రీడా కారులు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

– కుమ్మర (శాలివాహన) సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 13. కవయిత్రి మొల్లమాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కామారెడ్డి కుమ్మర ( శాలివాహన ) సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కుమ్మరి రాములు, దకురి మోహన్ లు అన్నారు. కవయిత్రి మొల్ల 585 వ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఆమె చిత్రపటానికి కుమ్మర (శాలివాహన) సంఘం సభ్యులతో కలిసి పూలమాలు వేసి మొల్లమాంబ సేవాలను స్మరించుకుని కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మరులకు ప్రతి రాజకీయ పార్టీ రాజకీయ అవకాశాలు కల్పించాలని, కుమ్మర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వారి కులవృత్తిని అభివృద్ధి చేసుకునేందుకు నిధులు విడుదల చేయాలన్నారు. ప్రస్తుతం ముందు ముందు జరగబోయే స్థానిక ఎన్నికలలో కుమ్మరులకు ప్రతి రాజకీయ పార్టీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసిలకు స్థానాలను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సత్తయ్య (రిటైర్డ్ టీచర్), దకురి ప్రవీణ్, కుమ్మరి యాదగిరి, కుమ్మరి కృష్ణ (టీచర్), కుమ్మరి గోపాల్, కుమ్మరి లక్ష్మణ్, కుమ్మరి మధు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప స్వామి దేవాలయ అభివృద్ధికి విరాళం

– అందజేసిన మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 13. కామారెడ్డి పట్టణంలోని అయ్యప స్వామి దేవాలయ అభివృద్ధికి ఇచ్చిన మాట ప్రకారం అక్షరాల"ఐదు లక్షల రూపాయలు విరాళాన్ని మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు అందజేశారు. అలాగే అయ్యప స్వామి దేవాలయ ఆధాక్షులు నస్కాంటి శ్రీనివాస్,కుంభల రవి యాదవ్,గొనె శ్రీనివాస్,గురుస్వామి ఉదయ్,మాజీ కౌన్సిలర్ మొటూరి శ్రీకాంత్,పంపరి లక్ష్మణ్,లింగం, నరేందర్ రావు,బాలరాజ్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రాంమోహన్,మాజీ సర్పంచ్ మద్దెల రాజు, ఏఎంసి డైరెక్టర్ కొత్త అరవింద్,మాజీ ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి,కసాల సన్నీ గౌడ్.రాహుల్ గౌడ్,మూతి, తదితరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి

– రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 13. ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర వాటితో ముడిపడిన అంశాల గురించి చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ అన్నారు. జిల్లా కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో గురువారం హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లతో పాటు ఈ.ఆర్.ఓలు తమతమ స్థాయిలలో పొలిటికల్ పార్టీ మీటింగ్ లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశాల తేదీ, సమయాన్ని ఖరారు చేస్తూ ముందస్తుగానే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, సమావేశాల వివరాలను సీఈఓ కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు కూడా పంపించాలని సూచించారు. కాగా, ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని సీ.ఈ.ఓ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సిఈఓ ఆదేశించిన మేరకు సమావేశం వివరాలు, మినిట్స్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేస్తూ, సిఈఓ కార్యాలయానికి సమర్పిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ, నాయాబ్ తహసీల్దార్ అనీల్, తదితరులు పాల్గొన్నారు.

## నేడే హెూలీ..హెూలీ విశిష్టత

కవి లెక్చరర్ ఉమాశేషారావు వైద్య



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 13. హెూలీ అంటే అందరికీ సరదాని పిల్లలనుంచి పండు ముసలి వరకు రంగులు చల్లుకుంటూ ఆలింగనం చేసుకుంటూవాత్స ల్యాన్ని ప్రకటిస్తారు హెూలీ ఎం త సరదానో కొన్ని సందర్భాల్లో చర్మ వ్యాధులు కృత్రిమ రంగు ల వల్ల అనారో గ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. అందు చేత కృత్రిమ రంగులకు దూరం గా ఉండి హెూలీని సరదాల కేళి గా మార్చుకుందాం. అతిగా తాగడం దుర్గా రంగుల చల్లుకో వడం మానుకోవాలి. హెూలీ పండుగ విశిష్టతను తెలిపే కొ న్ని కథలను మనం గమనిద్దాం మనలోని చేదును దహనం చేసేదే హెూలీ ,హెూలీ పండుగ జరుపుకోవడానికి కారణాలు రాక్షస రాజు హిరణ్య కశపుడి కుమారుడు ప్రహల్లాదుడు నిత్యం విష్ణు మూర్తిని స్మరిస్తుం టాడు. అది హిరణ్య కశపుడికి నచ్చదు. దీంతో అతని సోదరి హెూలికను పిలిచి ప్రహల్లాదుడి ని మంటల్లో ఆహుతి చేయాల ని కోరుతాడు.దానికి ఆమె ప్రహల్లాదుడిని ఒడిలో కూర్చో బెట్టుకొని మంటల్లోకి దూకు తుంది. అయితే ప్రహల్లాదుడు బతికి హెూలీ మరణిస్తుంది.అం దుకే హెూలీ అని పేరు వచ్చిం ది.తెలంగాణలో చాలా ప్రాంతా ల్లో హెూలీకి ఒకరోజు ముందు కూడాలల్లో కట్టెలు పేర్చి కామ దహనంచేస్తారు. కామ దహ నం చేసిన బూడిదని పెట్టుకొని తెల్లారి స్నాన మాచరించుట ఆచారంగా ఉంది. పిల్లలు భ య పడినట్లయితే కాముని బుడిద పెడతారు. ఇంకో పురాణ కథ కూడా ఉంది. హెూలీ రోజు శ్రీకృష్ణుడు గోపి కలతో కలిసి బృందావనంలోని పువ్వులతో రంగులతోఉత్సవా న్ని జరుపుకున్నట్లుగా భావిస్తా రు. ఇలా రంగులు పూలుచల్లు కోవడం ద్వారా ప్రేమ సౌభాగ్యా లు వెల్లి విరుస్తాయని నమ్మకం కృతయుగంలో రఘునాథు డ నే సూర్యవంశం మహారాజు ఉండేవాడు. ఓ రోజంతా ప్రజ లు వచ్చి హెూలిక అనే రాక్షసి తమ తమ పిల్లలను బాధి స్తుందని మొరపెట్టుకుంటారు. ఆ సమయంలో అక్కడే ఉన్న నారదా మహర్షి ఏటా పాల్గుణ పూర్ణమి రోజు హెూలికనుపూజి స్తే బాధలు తొలగిపోతాయని తెలుపుతాడు. ఆ పూజలుపగ టివేల చేస్తే కష్టాలు వస్తాయని రాత్రివేళ నిర్వహించాలని వివ రిస్తాడు. డోలిక అంటే ఉయ్యా ల అని అర్థం కూడా ఉంది. పాల్గుణ మాసం పూర్ణిమ తిథి లో బాల కృష్ణుని ఉయ్యాలలో వేసినట్లు పురాణాలు తెలుపు తున్నాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హెూలీ రోజున శ్రీకృ ష్ణుడి ప్రతిమను ఉయ్యాలలో వేసి డోలి కోత్సవం జరుపుతా రు. కృష్ణుడు కూడా రాదను ఉయ్యాలలో పెట్టి రంగులు పూసినట్లు చెప్తారు హిందువు లు వసంత కాలంలో వచ్చే పండుగను భారతదేశంలోనే కాకుండా నేపాల్ బంగ్లాదేశ్ ప్రవాస భార తీయులు కూడా జరుపుకుంటా రు.చెడుపై మంచి సాధించిన విజయాన్ని కూడా ఇవి సూచి స్తుంది.నేటి కాలం లో నిండిన స్వార్థం తో,మానవులు మృగలుగా ప్రవర్తిస్తూ న్న సంఘటనలు కోకొల్లలు.అందుకు మానవ త్వాన్ని పురికొల్పి మనలోని దాగి ఉన్న చెడు ను దాహం చేద్దాం. హెూలీ అర్థానికిపారమా ర్థం చేకూర్చుదాం.

## గ్రామీణ ప్రాంత నియోజక వర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

– రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 13 యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. చర్చించిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్లను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ నియోజక వర్గాల్లో ఐ.టీ. ఐ. ల ఏర్పాటుకు అవసరమైన రెండు ఎకరాల చొప్పున భూములను గుర్తించి ప్రతిపాదనలు సమర్పిస్తామని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని బిచ్కుంద మండల కేంద్రంలో ఐ.టీ.ఐ. ఉన్నదని తెలిపారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఏం.కోటేశ్వర్లు, కలెక్టరేట్ సెక్షన్ పర్యవేక్షకులు , తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక సేవాలో మానవత్వం

## చాటుకున్న ముంతల అశోక్ కుమార్ కుటుంబం



కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి (లింగంపేట) మార్చి 13. లింగంపేట మండలం పోతైపల్లి గ్రామానికి చెంధినా ముంతల అశోక్ కుమార్ కుటుంబం ఒక నూరుపేద కుటుంబం నుండి కష్టపడి పై చదువులు చదువుకొని నెంబెర్ వన్ యూనివర్సిటీ లో చదువుకోని ఎంబీఏ పూర్తి చెసారు. అతని భార్య రజని బిఏ పూర్తి చేసి ఉపాధ్యాయ వృత్తి చెస్తున్నారు. అతని పెద్ద కొడుకు ముంతల శైలేష్ కుమార్ ఐఐటి పూర్తి చేసి,ఐఐఎం ఇన్స్టిట్యూట్,కాళికాట్ నుండి నిర్వహణ కోర్స్ 2020 సంవత్సరంలో పూర్తి చేశారు. చిన్నా కొడుకు సాకేత్ కుమార్ గీతం నుండి కంప్యూటర్ సైన్సో ఇంజనీరిఇంగ్ విశ్వవిద్యాలయ ఇది పూర్తి చేస్తారు.ముంతల అశోక్ కుమార్ వాళ్ళు నలుగురు బ్రదర్స్ ప్రైవేట్ వ్యాపారం హైదరాబాద్లో చెస్తున్నారు. అశోక్ కుమార్ చాల మంచి మానవత్వంతో పాటు మంచి మనసుగల వ్యక్తి అతని పుట్టినా సొంత వురిలో అల్లూరమ్మ దేవాలయానికి ఒకా లక్షా ఎనభై వేయిలు 1,80,000 సహాయం అందించారు. మల్లి కొత్తగ ఐతునటువంటీ హనుమాన్ అలయానికి ఒక లక్ష ఇరవాయ్ అయిదు వేయిలు 1,25,000 సహాయం అందించనున్నారు. పెద్దమ్మ అలయనికి ద్వజ స్థంబం ఏర్పాటుకి 1,10,000 రూపాయుల ఇచ్చి చెయించారు మరియు పాఠశాలనికి ముంతల అశోక్ కుమార్ తండ్రి కృష్ణ మూర్తి 3000 గజం, స్థలం బహుమతి గా ఇవ్వడం జరిగింది. పాఠశాలలో టేబుల్స్, కంప్యూటర్లు,కంబాక్స్, పెన్నులు,పరీక్ష ప్యాడ్‌లు మారెన్నో పేద పిల్లలకు గ్రామంలో కాకుండ హైదరాబాద్ లో స్కూల్ లో కుడా సహాయం అందించిచారు మరియు పేద ప్రజలకు కుడా దుప్పట్లు సహాయం అందించారు .హైదరాబాద్ లో ప్రభుత్వ ఆసుపత్రి లో వారం కి ఒకాసారి భోజనం అందిస్తారు ఇలాంటి మారెన్నో గుడుకి ఇంకా బడి కి చాలా సహాయం అందిచారు. ముంతల అశోక్ కుమార్ 15 సంవత్సరాలు నుండి సామాజిక సెవలు చేస్తున్నరు. అయానా పెరూకె కాదు, చాల మంచి మనసున్న వ్యక్తి అని చెప్పుకోవచ్చు,

## రసాభాసగా పీఏసీఎస్ మహాజన సభ సమావేశం

– రుణమాఫీపై సభ్యుల నిలదీత



నాగిరెడ్డిపేట్ మార్చి13(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ మహాజన సభను గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు.ఈ మహాజన సభ సమావేశం రసాభాసగా కొనసాగింది. ఈ మహాజన సభాసమావేశం సంఘ అధ్యక్షులు దుందిగల్ల నర్సింలు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి సందీప్ కుమార్ 1-4-24 నుండి 10-3-25 వరకు అయిన జమ,ఖర్చులను చదివి వినిపించారు.ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి సొసైటీ వార్షిక నివేదికను చదువుతుండగా కొంతమంది సభ్యులు అడ్డు తగిలారు. సొసైటీ పరిధిలో చాలామందికి రుణమాఫీ కాలేదని అందుకు బాద్యులు ఎవరని ఎందుకు రుణమాఫీ కాలేదని రైతులు నిలదీశారు. సొసైటీ తప్పిదంవలనే రైతులకు రుణమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో సొసైటీ వైస్ చైర్మన్కల్పించుకొని సొసైటీ లో ఏలాంటి పోరపాటు జరగలేదని నిజామాబాద్ సహకార బ్యాంక్ నుండి నివేదిక తీసుకొని ప్రభుత్వం రుణమాఫీ చేసిందని సభలో వివరించారు. సొసైటీలో నమోదు చేసిన నివేదికనే జిల్లా వెబ్ సైట్లో ఉంటుంది కదా పొరపాటు మీ సొసైటీ లోనే జరిగిందని ఆరోపించారు.మాల్తుమ్మెద గ్రామా శివారులో రెండు సంవత్సరాల క్రితం భూమిని సంఘ పరిధిలో పెట్రోల్ పంప్ నిర్వహణ కోసం 6 లక్షల రూపాయలు కొనుగోలు చేసి 2 లక్షల రూపాయలతో ఈ భూమిని అభివృద్ధి చేసి వృధాగా ఉంచారని సంఘ అధ్యక్షుడిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు. రైతులకు అవసరమైన ధర్మకాంటను నిర్మించాలని గత సంవత్సరం మహాజన సభలో తీర్మానం చేయగా ఇప్పటి వరకు ఎలాంటి పనులు ప్రారంభించలేదని అధ్యక్షుడిపై,పాలకమండలి పై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. సొసైటీ ద్వారా వచ్చిన లాభాలకు ఖర్చులను సరిసమానం చేసి లెక్కలు చూపారే తప్పా రైతులకు మేలు జరిగే ఎలాంటి పనులను చేపట్టలేదని రైతులు వాపోయారు.ఈ సంఘ పరిధిలో 11 గ్రామాల్లో 5487 మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారని రైతల అభివృద్ధి కోసం ఈ పాలక వర్గాన్ని ఎన్నుకున్నారే తప్పా ఏకపక్ష నిర్ణయాలు కోసం కాదని పాలక వర్గం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని రైతులు సూచించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, నాయకులు రాంచంద్రారెడ్డి, వివిధ గ్రామాల రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పౌర్ణమి సందర్భంగా శ్రీ పరంజ్యోతి

## ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 13. శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో పురస్కరించుకొని శ్రీ పరంజ్యోతి భగవతీ భగవానల దివ్యపాదుకలకు అభిషేకము అర్చన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది, వంశాభివృద్ధి పూజను నిర్వహించడం జరిగింది. ఈ వంశాభివృద్ధి పూజ యొక్క మహా సంకల్పం ఈ పౌర్ణమి రోజున ఎవరైతే శ్రీ పరంజ్యోతి భగవతి భగవానులను అర్చించి ఆరాధించి ఈ పూజలో పాల్గొంటారు వారి వంశాన్ని రక్షించాలనేటువంటి మహా సంకల్పంతో శ్రీ పరంజ్యోతి అనుగ్రహంతో ఈ కార్యక్రమాన్ని గత సంవత్సరం పైగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. మాచారెడ్డి మండల కేంద్రంలో అక్కాపూర్ రోడ్డులో ఈరోజు ఆర్యవైశ్య సంఘం సహాయంతో దాదాపు 400 నుండి 500 మంది వరకు అన్న ప్రసాద వితరణ ను చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి సేవా సంఘం కామారెడ్డి సేవకులు ఎర్రం విజయ్ కుమార్ సిద్ధంశెట్టి శ్రీనివాస్ మరియు మాచారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీశ్రీ కుమ్మర

## మొల్ల 585 వ జయంతి వేడుకలు



(ప్రజా జ్యోతి) ఆర్ సి మార్చ్ 13 బీర్కూర్. కామారెడ్డి జిల్లా,బీర్కూర్ మండల కేంద్రం లో శ్రీశ్రీ కుమ్మర మొల్ల గారి 585 వ జయంతి వేడుకలు కుమ్మర సంఘం లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బాలయ్య, శ్రీనివాస్, హ్యాన్మాండ్లు, రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ నీటి విడుదల!

(ప్రజా జ్యోతి )ఆర్ సి మార్చ్ 13 బీర్కూర్.. నిజాంసాగర్ నుండి ఈరోజు సాయంత్రం 6 గంటలకు యాసంగి-2025 కి 5వ విడుత నీరు విడుదల చేస్తున్నారని. అందువలన ప్రజలు కాలువ పరిధి లోకి ఎవరు కూడా 14-03-2025 హెూలీ సందర్భ%శీ% గా స్నానాలు కు వెళ్ళవద్దని హెచ్చరిక జారీ చెయ్యడమైందన్నారు. అలాగే రైతులు నీటిని పొదుపుగా వాడుకోమని జిల్లా ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారని తహసిల్దార్ లతా తెలిపారు.

### ఆలయ అభివృద్ధికి విరాళం

## అందించిన చిన్న మల్లారెడ్డి గ్రామస్తులు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) మార్చి 13 మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో గల లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన హారిక 7650 చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## పోలీస్ కామారెడ్డి సబ్ డివిజన్ సందర్శించిన జిల్లా ఎస్పీ




కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 13. కామారెడ్డి సబ్ డివిజన్ కార్యాలయంను బుధవారం జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర, సందర్శించారు.ఈ సందర్భంగా కామారెడ్డి సబ్ డివిజన్ కార్యాలయంను, పరిసరాలతో పాటు, రికార్డ్ గదులను పరిశీలించి, సబ్ డివిజన్లో గల పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన అధికారుల, సిబ్బంది వివరాలను ఏఎస్పి చైతన్య రెడ్డి ఐపిఎస్ ని అడిగి తెలుసుకున్నారు. ఎస్పి వెంట జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య ఉన్నారు.

## హిందీ అధ్యాపకుడిని సన్మానించిన గఫూర్ శిక్షక్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 13. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన హిందీ లెక్చరర్ పోస్టుల లో కామారెడ్డి కి చెందిన హిందీ పండిత్ పాధ్యాయుడు రమేష్ చైతన్య ఎంపిక కావడం పట్ల రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నదని ఆర్ యు పి పి టి జి. పండిత పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. ఈ సందర్భంగా రమేష్ చైతన్యను సన్మానించరు. జూనియర్ లెక్చరర్ హిందీని సాధించిన రమేష్ చైతన్య ఉత్తమ ఉపాధ్యాయుడే కాకుండా మంచి శిక్షణ నైపుణ్యాలు కలిగిన మోటివేటర్ గా విద్యార్థులకు ఎంతోమందికి శిక్షణను గతంలో మేటి ఉపాధ్యాయునికి మేటి ర్యాంకుతో హిందీ లెక్చరర్గా ఉద్యోగం రావడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆర్ యు పి పి టి జి హర్షం వ్యక్తం చేసిందన్నారు.

## గురుకుల మైనార్టీ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

హుస్నాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి):
హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ గురుకుల మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం కు గాను 5వ తరగతి, ఖాళీగా ఉ




న్న 6,7,8 తరగతులకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఇసి, హెచ్ఈసి కోర్సుల ప్రవేశంకు ఆన్ లైన్ లో దరఖాస్తు నమోదు చేసుకోవాలని తెలిపారు. మైనారిటీ విద్యార్థులు, వారి వారి రిజర్వేషన్ల ప్రకారం అన్ని మతాల వారికి అవకాశం ఉన్నందున ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్య, హాస్టల్ సౌకర్యం కల్పించబడుతుందన్నారు.
వివరాలకు 7995057876, 9618142493, 9177362524, 9959113694 ఫోన్ నెంబర్ లకు సంప్రదించాలని సూచించారు.

## ఇంజనీర్ కళాశాల ఏర్పాటుకు స్థలం పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

హుస్నాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి):
హుస్నాబాద్ పట్టణ పరిధిలో కొత్తగా శాంక్షన్ అయిన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు



10 నుండి15 ఎకరాల భూమి కోసం హుస్నాబాద్ పట్టణ పరిధిలో పలు ప్రాంతాలను గురువారం శాతవాహన యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ తోకలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఉమ్మాపూర్ గ్రామ శివారులోని మహాసముద్రం గండి సమీపంలో గల ప్రభుత్వ స్థలం, జిల్లెలగడ్డ లో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సిల్ పాఠశాల పక్కన గల ప్రభుత్వ స్థలం, పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గల స్థలాలను పరిశీలించారు. వీటిలో అనువైన స్థలం ఎంపిక చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, తహశీల్దార్ రవీందర్ రెడ్డి, యూనివర్సిటీ బృందం తదితరులు ఉన్నారు.

## అగ్నివీరులకు దరఖాస్తు

**జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, స్టోర్ కీపర్, ట్రేడ్స్మన్ విభాగంలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ**

**రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీలా చంద్రం**

రాయపోల్ మార్చి 13 ప్రజా జ్యోతి: భారత సైన్యంలో 2025-26 సంవత్సరానికి అగ్నివీర్ విభాగం లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయిందని ఆజాద్ డిఫెన్స్



అకాడమీ చైర్మన్(రిటైర్డ్ ఆర్మీ) నీల చంద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్నివీర్ విభాగంలో జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, స్టోర్ కీపర్, ట్రేడ్స్మన్ విభా గంలో పోస్టులు భర్తీ చేయనున్నట్లు సికింద్రా బాద్ ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఒక ప్రక టనలో తెలిపింది. అని అన్నారు.ఈనెల 12 నుంచి ఏప్రిల్ 10 మధ్య ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. జూన్లో ఆన్లైన్లో పరీక్ష ఉంటుంది. దరఖా స్తుదారులు తమ అర్హతలను బట్టి ఏవైనా రెం డు కేటగిరీలకు మాత్రమే దరఖాస్తు చేసుకో వచ్చు. 2004 అక్టోబర్ 1 నుంచి 2008 ఏప్రిల్ 1న మధ్య జన్మించిన పెళ్లికాని పురుషులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. నియామక ప్రక్రియ పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా జరుగుతుందని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

## రూ.4 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు

కోహెడ, మార్చి 13 (ప్రజా జ్యోతి):
కోహెడ మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన వెల్దండి సత్తయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్లోని %వీచీజీ% క్యాన్సర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎంపీ పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగానే, ఆయన ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా సత్తయ్య వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 4,00,000/- (నాలుగు లక్షల రూపాయల) %బూాజ% మంజూరు చేయించారు.సత్తయ్య కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపద సమయంలో అండగా నిలిచిన ఆయనకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు.ఈ సహాయం జరిగేందుకు కృషి చేసిన గ్రామ శాఖ అధ్యక్షులు పోలు శ్రీనివాస్ కి కూడా కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# రంగురంగుల హోలీ పండుగ

## సంబరాలు జరుపుకున్న అంతక పేట విద్యార్థులు

హుస్నాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి):
అంతకపేట ప్రభుత్వ పాఠశాలలో గురువారం



రంగురంగుల ముందస్తు హోలీ పండుగ సంబరాలు నిర్వహించారు. జహోలీ పండుగ యొక్క విశిష్టత గురించి ప్రాథమిక పాఠశాల అంతక పేట ప్రధానోపాధ్యాయుడు బానోతు మోహన్ నాయక్ వివరిస్తూ సృష్టిలోని ప్రకృతి సిద్ధమైన మోదుగు చెట్టు చాలా రకాలుగా మనకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదుగు ఆకులతో చేసిన విస్తరాకుల్లో భోజనం చేయడం ఆరోగ్యానికి మంచిదన్నారు. అలాగే మన పూర్వీకులు శివరాత్రి పర్వదినాన పరమశివుడికి ఇష్టమైన పువ్వు మోదుగు పువ్వు ప్రీతిపాత్రమైనదని మోదుగ పువ్వు ఎర్రగా అందమైన, పూల



గుత్తులతో మోదుగు చెట్టు చూడడానికి ఎంతో అందంగా ఉండటమే కాకుండా మోదుగు పువ్వులను అగ్నిపూలు అని కింశుక వృక్షం అని కూడా పిలుస్తారన్నారు. మోదుగ పూలు చిలుక ముక్కు లాగా కొక్కెంలా ఉండే నారింజ వర్ణంలో చాలా అందంగా ఉండి చూపర్లను కనువిందు చేస్తాయన్నారు. మోదుగు పూల ముప్పోడిని ఉపయోగించి రంగులతో విద్యార్థుల ఎంత సంతోషంగా హోలీ ఆడారన్నారు. ఈ మోదుగ పువ్వులను, ఆకులను అనేక పూజా కార్యక్రమాల్లో ఉపయోగిస్తూ నైవేద్యం చేస్తారని ఈ చెట్టు యొక్క బెరడును ఎండబెట్టి దానిని హోమాలలో ఉపయోగిస్తారన్నారు. ఈ బెరడు ని కాల్చి ఇంట్లో ఉంచడం ద్వారా చెడువాసన మరియు దుర్గంధము పోగొట్టవచ్చు చెట్టు యొక్క కలపను ప్యాకేజీ బాక్సులలో తయారీలో కూడా ఉపయోగిస్తారని రసాయనాలు కలిపినటువంటి రంగులను వాడుతూ హోలీ ఆడితే మన ఆరోగ్యానికి మన శరీరానికి హానికరం కావున విద్యార్థులకు ఈ మోదుగు పువ్వు గురించి తెలియజేయాలని ఉద్దేశంతోటి మా పాఠశాలకు దూరంగా ఉన్నప్పటికీ గుట్టమీదికి వెళ్లి పువ్వులను తీసుకువచ్చి పిల్లలతో కలిసి హోలీ సంబరాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ హోలీ సంబరాల జరుపుకునే సమయంలో మా పాఠశాల ఉపాధ్యాయ బృందం మధుసూదనాచారి, రమాదేవి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేణుక, స్కావెంజర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను పెనాల్టీపై 90% రాయితీ కల్పించాలి

**అసిస్టెంట్ కలెక్టర్, ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన పట్టణ బి.ఆర్.ఎస్ నాయకులు**

జహీరాబాద్, మార్చ్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి హెచ్ యం సి గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో పౌరులకు



ఆస్తిపన్ను పెనాల్టీపై 90 % రాయితీ అవకాశం కల్పిస్తూ ఓ టి ఎస్ (%శీఅవ˜అవవ ఒఎ్ట్రవవఎవ%) 07/03/2025 ఉత్తర్వులను జారీ చేసింది. గురువారం జహీరాబాద్ శాసనసభ్యులు మానిక్ రావు ఆదేశాలతో పట్టణ బి ఆర్ ఎస్ నాయకులు జిల్లాల పరిధిలోని అన్ని మున్సిపాలిటీలలో కూడా ఆస్తి పన్ను పెనాల్టీపై( వడ్డీ) 90% రాయితీ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైని) మనోజ్, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి ఆర్డిఓ రాజు ను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది... సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్ మాట్లాడు తూ... మున్సిపాలిటీ పరిధిలోని పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని జి హెచ్ యం సి మాదిరిగానే ఆస్తి పన్ను పెనాల్టీపై 90% రాయితీని అన్ని మున్సిపాలిటీలోని



ప్రజలకు అవకాశం ఇవ్వాలని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం భేదం లేకుండా రాష్ట్రంలోని ప్రజలను అందరిని సమానంగా చూడాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజల సౌకర్యార్థం 90% రాయితీ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అవకాశం కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకుబ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, నాయకులు ప్రభు యాదవ్, శివప్ప, ఆశం, రాకేష్, సాజిద్, అలీ, నరేష్ రెడ్డి , సికందర్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు సర్వేలతో పరిశ్రమలకు భూములు కట్టబెట్టిన టి జి ఐ ఐ సి అధికారులు...

మనోహరాబాద్, మార్చ్ 13 ( ప్రజా జ్యోతి )
గత ప్రభుత్వ హయాంలో మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని కొండాపూర్,ముప్పిరెడ్డిపల్లి చెందిన=సర్వే నంబర్



129,131,కి చెందిన 191 ఎకరాల ప్రభుత్వ భూమిని పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం తీసుకొని పారిశ్రామవాడకి టిజిఐఐసికి అప్పగించింది. అయితే ఇది ఇలా ఉండగా చుట్టుపక్కన ఉన్న తూప్రాన్ మండల పరిధిలోని రెవెన్యూ గ్రామం మజీద్ పల్లి మనోహరాబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న గ్రామాలకు వ్యవసాయ భూములకు చెందిన రోడ్డుతో పాటు పట్టా భూములను కూడా టీఎస్ ఐఐసీకి అప్పగించారు. దీనితో మజీద్ పల్లి ఎన్కె గ్రామానికి వెళ్లేందుకు ఉన్న నక్షదారిని కూడా దారిని పరిశ్రమలకు కేటాయించడంతో సుమారుగా 42 నుంచి 50 ఎకరాల వరకు రైతులు పండిస్తున్న పంటల పొలాలకు వెళ్లే దారి కనుమరుగవుతుంది.

దీనితో రైతులు ఆందోళన చెందుతూ పెద్ద ఎత్తున పరిశ్రమ కట్టడాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ముప్పిరెడ్డిపల్లి గ్రామ రైతులు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా ఉన్న నక్షదారిని ఊర చెరువుని అక్కడికి వెళ్లడానికి వరి కోత మిషన్లు ట్రాక్టర్లు పోకుండా దారినీ పరిశ్రమలకు ఇవ్వడం తో చుట్టుపక్కల ఉన్న పట్టాదారులు ఆశ్చర్యానికి గురైయ్యారు.. కనీస నోటీసులు ఇవ్వకుండా సర్వే చేసి పరిశ్రమలకు కేటాయించడంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పలుమాలు



అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేకుండా పరిశ్రమలను ఇంకో చోటికి తరలిస్తున్నారు తప్ప మరలా ఇంకో పరిశ్రమ రాగానే సమస్య మొదటికి వస్తుంది. దీని కారణంగా గ్రామానికి రైతులకు పట్టాదారులకు ఎన్నో రకాల ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ విషయమై గురువారం నాడు ఎంకే మసీదు పల్లి రైతులు ముప్పిరెడ్డిపల్లి రైతులు మనోహరాబాద్ మండల తాసిల్దార్ కు ఆర్డిఓ జయచంద్రారెడ్డికి కలెక్టర్ రాహుల్ రాజుకి వినతి పత్రం అందజేసి మా పొలాలకు వెళ్లేందుకు దారి ఇవ్వాలని కోరారు.

ఈ విషయంపై టిజిఐసి అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ అటు పరిశ్రమ యజమానులకు ఇటు రైతులకు ఇబ్బందుల గురిచేస్తూ పట్టించుకోవడంలేదని బాధ్యతారహితంగా వ్యవహరిస్తురని రైతులు అగ్రహారం చేస్తున్నారు. ఈ విషయమై కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని లేదంటే గ్రామం నుండి టీజీఐఐసీ పార్కి కి ఇచ్చిన పట్టా ల్యాండ్కు అడ్డంగా కందకం తీసి నిరసన వ్యక్తం చేసి పరిశ్రమలకు వెళ్లే దారిని మూసివేస్తామని హెచ్చరిస్తున్నారు.

## సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రిని కలసిన మాల నేతలు

జహీరాబాద్, మార్చ్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )
గురువారం రోజున మాల సామాజిక నేతలు, సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ సహాయ మంత్రి రాందాస్ అత్వాలే ని, ఢిల్లీలోని వారి కార్యాలయంలో కలిశారు. ఎస్సీ రిజర్వేషన్ 15% నుంచి 18% శాతం పెంచాలని,తెలంగాణలో జరుగుతున్న సమస్యలపై పలు విషయాలు చర్చించడం జరిగిందని, అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ వల్ల ,మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని తెలియ జేయడం జరిగిందని తెలిపారు.
18% లో మాలలకు 8% శాతం, ఉపకులాలకు 3% శాతం మాదిగలకు 7% శాతం చేయాలని వినతి పత్రం అందజేశాము అని తెలిపారు.దానికి వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మాల మహానాడు జనరల్ సెక్రెటరీ దుబ్బాక నవీన్, మహర్ ఎన్ ఎస్ కె ఆకాశ్, చేతన్ కుమార్, ప్రవీణ్, శ్రావణ్, సమతా సైనిక్ దళ్ కోహీర్ మండల్ ప్రెసిడెంట్ బేగరి శ్రీకాంత్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సెల్ఫ్ గవర్నమెంట్ డే స్వయం పరిపాలన దినోత్సవం

జహీరాబాద్, మార్చ్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )
నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ఝరాసంగంలోని విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ గురువారం




పాఠశాలలోని విద్యార్థులు బి దీక్షిత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా ఉపాధ్యాయులుగా ప్రజ్వలిక సంజన వైష్ణవి సాయి కీర్తన రుహీన మహిన్ అబూబకర్ అలీ అబ్బాస్ బి ప్రకాష్ జి మధు జి నితీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పాఠశాల బి నాగన్న ప్రధానోపాధ్యాయు రాలు బి శ్వేత మరియు ఉపాధ్యాయుల బృందంతో వారిని శాలువాలతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించండి

**జహీరాబాద్ పోలీస్ అధికారులు డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి**

జహీరాబాద్, మార్చ్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )
నేడు హోలీ పండుగ మరియు రంజాన్ మాసంలో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఉండడం కొరకు జహిరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. పట్టణంలో సర్వమత సమ్మేళనంతో పట్టణంలో శాంతి నెలొల్పాలనే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలపడం జరిగింది. పరమత సహనం పాటించే





విదంగా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇట్టి సమావేశానికి పట్టణంలోని వివిధ మతాల పెద్దలు, పుర ప్రముఖులు హాజరు కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఉద్దేశించి డిఎస్పీ కే. రామ్మోహన్ రెడ్డి మరియు పట్టణ సీఐ శివలింగం, పట్టణ ఎస్ఐ కాశీనాథ్, కోహిర్ ఎస్ఐ సతీష్ మాట్లాడడం జరిగింది.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జహీరాబాద్, మార్చ్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )
ఎస్సి వర్గీకరణ లేకుండానే తెలంగాణలో ఉద్యోగాల పరీక్ష ఫలితా లను విడుదల చేయడానికి చేస్తున్న కుట్రలను నిరసిస్తూ జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు రెండవ రోజు దీక్ష. అబ్రహం మాదిగ, ఉల్లాస్ మాదిగలు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సి వర్గీకరణపై చట్టం చేస్తామని ఒకవైపు చెప్తూనే, మరొక వైపు ఆగమేఘాల మీద ఎవరు అడుగ కున్నా ఊటావుటిన ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న రేవంత్ రేడ్డి ఎవరి మెప్పు కోసం తలొంగ్గి నమ్మిన మాదిగలను ద్రోహం చేయడం ముఖ్య మంత్రిగా మీకు తగునా ఇప్పటికే మీవల్ల నష్టపోయాం.మళ్ళీ నమ్మక ద్రోహం తలపెట్టకు నమ్మిన వారిని నయవంచన కు గురి చేయకు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోమని ప్రశ్నిస్తూ, శాంతియుతంగా నిరసన చేపడుతున్న మా మాదిగ విద్యార్థులను అక్రమ అరెస్టులు చేయించడం. హేయమైన చర్య.కచ్చితంగా ఈ తెలంగాణ గడ్డమీద పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న నాయకత్వంలో రేవంత్ రెడ్డిని రాజకీయం గా సమాధి చేయడం పక్క అని తెలియ జేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పియస్, ఏంఎస్పి, ఎం ఈ ఏఫ్ నాయకులు రాంచందర్, జైరాజ్, అరుణ్, ఆనంద్, జైపాల్, దిలీప్, దింపుల్, పవన్ కుమార్, శివప్ప, రాకేష్, అజయ్ మాదిగలు పాల్గొన్నారు.



## హోలీ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి!

• నందిగామ ఇన్స్పెక్టర్ ప్రసాద్



**నందిగామ, మార్చి 13 (ప్రజాజ్యోతి):** హోలీ పండుగ సందర్భంగా ప్రజల శాంతిభద్రతలను పరీక్షించేందుకు తోడ్పడాలని నందిగామ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 12 వరకు జరుపుకోవాలని సూచించారు. ఆ తర్వాత ఎవరైనా హోలీ ఆడుతున్నట్లు తెలిస్తే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇష్టపడని వ్యక్తులు ప్రదేశాలు వాహనాలపై రంగులు చెల్లితే కఠినంగా నిషేధించబడిందన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పోయడం శరీరక మానసిక వేధింపులకు గురి చేయడం తీవ్రంగా నేరం కిందికి పరిగణించబడుతుందని పేర్కొన్నారు. పబ్లిక్ రోడ్డు బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం అసభ్యంగా ప్రవర్తించడం మద్యం మత్తులో అల్లర్లు చేయడం నిషేధమని అన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి హోలీ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

## ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం నాయకులు



**సంగారెడ్డి, మార్చ్ 13, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా కు నూతనంగా విచ్చేసిన ఎస్పీ ని మర్యాదపూర్వకంగాని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మరియు జిల్లా వెనుకబడిన తరగతుల సంఘం సంక్షేమసంఘం బీసీ నాయకులు. ఈ సందర్భంగా ఢిల్లీ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ జిల్లాకు నూతనంగా విచ్చేసిన ఎస్పీని మర్యాదపూర్వకలవడం జరిగిందన్నారు. జిల్లా బీసీ సంఘం నాయకులు అధికారులకు ఎల్లవేళలా సహకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘంకార్యనిర్వక అధ్యక్షుడు ప్రభు గౌడ్ మరియు రాష్ట్ర సంఘ నాయకులు శ్రీ కృష్ణయ్య, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కరణ్ జిత్ సింగ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కి వినతిపత్రం అందించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఉన్న సమస్యలపై గురువారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ని కలిసి పెండింగ్లో ఉన్న స్మశాన వాటిక నిధుల కొరకు, దీన్ దయాల్ నగర్, నాగార్జున కాలనీ, భరత్ నగర్ కాలనీ లోని ఎల్ఐజి మిగతా బస్తీల్లో కాలనీలో రోడ్ల కొరకు వినతి పత్రం అందించారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది

◆ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ కు చెందిన ఎల్.వనిత అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ని సంప్రదించారు. ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి మంజూరైన 1,50,000/- లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరి పత్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ నాయకులు రాఘవులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో... కాంప్లెక్స్ స్థాయి క్విజ్ పోటీలు





**పరిగి, మార్చి 13 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి మండల కేంద్రంలోని శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూప్ఖాన్ పేట్ కాంప్లెక్స్‌లో గురువారం క్విజ్ పోటిలప నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి గోపాల్ మాట్లాడుతూ శిక్షణ ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం నిర్వహించే క్విజ్ కాంపిటీషన్ చాలా బాగుందని పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు శిక్షణ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పోటీలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పరిగి క్విజ్ కాంపిటీషన్లో విన్నర్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్ సీనియర్ మెంటార్ రాజు, హనుమంతు, యాదయ్య, నరసింహులు, రమేష్, సమంత, కవిత, యాదప్ప, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం నాయకులు



**సంగారెడ్డి, మార్చ్ 13, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా కు నూతనంగా విచ్చేసిన ఎస్పీని మర్యాద పూర్వకంగాని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మరియు జిల్లా వెనుకబడిన తరగతుల సంఘం సంక్షేమ సంఘం బీసీ నాయకులు. ఈ సందర్భంగా ఢిల్లీ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ జిల్లాకు నూతనంగా విచ్చేసిన ఎస్పీని మర్యాదపూర్వకలవడం జరిగిందన్నారు. జిల్లా బీసీ సంఘం నాయకులు అధికారులకు ఎల్లవేళలా సహకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘంకార్యనిర్వక అధ్యక్షుడు ప్రభు గౌడ్, రాష్ట్ర సంఘ నాయకులు శ్రీ కృష్ణయ్య, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కరణ్ జిత్ సింగ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు బదిలీ తప్పనిసరి

• విధి నిర్వహణలో బాధ్యత కల్గి ఉండాలి • బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శిలకు ఘన సన్మానం • ఎంపీడీవో విశ్వ ప్రసాద్







**తాండూర్ మార్చి 13 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ విభాగంలో పనిచేసే ఉద్యోగులందరికీ కూడా బదిలీ తప్పనిసరని తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్ చెప్పారు. గురువారం రోజు తాండూరు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తాండూరు మండల పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో గుర్తు చేశారు. తాండూరు మండల పరిషత్ లో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వెళ్లడంతో ఎంపీడీవో విశ్వప్రసాద్ సమక్షంలో అందరిని సన్మానించి అభినందించారు. అదేవిధంగా వికారాబాద్ నియోజకవర్గం మర్పల్లి మండల పరిషత్‌లో విధులు నిర్వహించిన సుశీల్ తాండూరు ఎంపీవోగా బదిలీపై వచ్చిన సందర్భంగా తాండూర్ మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు ఘనంగా నిర్వహించి శుభకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగంలో స్థిరంగా ఒకే స్థానంలో విధులు నిర్వహించే అవకాశం ఎవరికీ కూడా లేదని చెప్పారు. బదిలీపై వెళ్లిన స్థానంలో బాధ్యతగా విధులు నిర్వహిస్తే అంతకంటే గొప్ప అవకాశం మరేదిలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పంచాయతీ కార్యదర్శులు పట్వారి ఆనంద్ రావ్, ఇస్మాయిల్, రాములు, పక్రోజి, వీరప్ప, బాలకృష్ణ, భవాని, అంబిక, శ్రావణి, సరితా, శివాని తదితరులు పాల్గొన్నారు.

## భూ పోరాటంలో పాల్గొంటున్న పేదలకు కనీస వసతులు కల్పించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి13 (ప్రజాజ్యోతి) :** సొంతింటి కల సాకారం చేసుకునేందుకు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ లో గత రెండున్నర సంవత్సరాలకు పైగా భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకుని భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదలందరికీ కనీస సౌకర్యాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం,రోడ్ల వసతులను కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి డిమాండ్ చేశారు. రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ భూ పోరాట గడ్డపై గుడిసెలు వేసుకున్న నిరుపేదల దాహార్తిని తీర్చేందుకు వడత్య కవిత రమేష్ నాయక్ దంపతులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదలు ఎండ వాన చలి లెక్కచేయకుండా వృద్ధులు చిన్నారులతో విష జంతువుల మధ్య తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి నిద్రిస్తూ సొంతింటి కల సాకారం దిశగా భూ పోరాటం సాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో అరత కలిగిన ప్రతి నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీలు గుప్పించిన కేసీఆర్ ప్రభుత్వం10 సంవత్సరాలు పాలించి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలు భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకొని భూ పోరాటంలో పాల్గొంటున్నారు అన్నారు. గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలకు తమ వంతు ఉడతా భక్తిగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కవిత రమేష్ నాయక్ దంపతులను ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు అభినందించారు. ఎన్ని అడ్డంకులు అవంతరాలు ఎదురైనా భూ పోరాటంలో పాల్గొంటున్న ప్రతి నిరుపేదకు ఇళ్ల పట్టాలు వచ్చేవరకు తమ పోరాటం కొనసాగిస్తూ నిరుపేదలకు అండదండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, కేతరాజు నరసింహ, కాటి అరుణ, వట్టి నవనీత, దాసరి ప్రసాద్, దేవమ్మ,ధూపం నిరంజన్, రమావత్ శక్రు నాయక్, సైదులు ముదిరాజ్, ఆవుల యాదగిరి, రాఘవేందర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

### వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్‌లో

# విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి

• పెండింగ్‌లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి
• ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలి
• విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలి
• ఏబీవీపీ రాష్ట్ర యూనివర్సిటీల కో-కన్వీనర్ నూకల నాగరాజ్ డిమాండ్




**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని ఏబీవీపీ రాష్ట్ర యూనివర్సిటీల కో-కన్వీనర్ నూకల నాగరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాగరాజ్ మాట్లాడుతూ "విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు బీసీ, ఎస్సీ, ఎస్టి బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని, వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారన్నారు. కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని, విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారన్నారు. గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదన్నారు. ఈ మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యం అయ్యిందన్నారు. చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు, ఐటిఐ కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70% ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయన్నారు. 3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50% ఖాళీలు దర్శనమిస్తున్నాయన్నారు. యూనివర్సిటీలకు వీసీలను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్ళను నియమించలేదన్నారు. రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ఐటిఐ, వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లే దిక్కన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు, గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను, నిరుద్యోగులను నట్టేటముంచిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నారు. వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించడంతో పాటుగా, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని, విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి, నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు.

## కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేస్ వెంచర్ 2లోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి

• కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేస్ వెంచర్ 2 కి సంబంధించి ఫైనల్ కాస్ట్, అధిక వడ్డీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు, నివాసితులు గురువారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్‌ని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఫోర్త్ ఫేస్ వెంచర్ 2 లోని ఫ్లాట్స్‌కు హౌసింగ్ బోర్డ్ అధికారులు ఫైనల్ కాస్ట్ విషయంలో అధికంగా రేటు నిర్ణయిస్తున్నా రని, వడ్డీ సైతం అధికంగా వేస్తూ తమను ఆందోళనకు గురి చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని రమేష్, కి వారు విజ్ఞాపన పత్రం అందజేశారు. దీనిపై రమేష్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను మంత్రి దృష్టికి అవసరమైతే సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తానని బాధితులకు హామీ ఇచ్చారు. దీంతో నివాసితులు హర్షం వ్యక్తం చేశారు.

## పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలి - కాలకుంట్ల స్వాతి



**బాలానగర్, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** మహి ళలు రాజకీయం గా ఆర్థి కంగా అన్ని రంగాల్లో రాణించాలని కాలకుంట్ల స్వాతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలానగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కాల కుంట్ల స్వాతీ, తులసి, సోనీ సుజాత, సుమలత, పి.స్వాతి, భాగ్య, పవిత్ర, మమత నేతృత్వంలో బాలా నగర్ డివిజన్ చరబండ రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో అంగ రంగవైభవంగా ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఆమె సన్మానించారు. అనంతరం కాలకుంట్ల స్వాతి మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో పోటీపడాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో రాణించడానికి ప్రోత్సహించింది అన్నారు. మహిళలు లేని ఇల్లు దీపం లేని కోవెల తో సమానం అని, మహిళలు ఇంటిని చక్కదిద్దే విషయంలో ఎంత శ్రద్ధ చూపిస్తారో దేశభక్తిలో కూడా అంతే శ్రద్ధ చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సునీత, రాములమ్మ, చిట్టెమ్మ, పి.లక్ష్మీ, మంగమ్మ, పి. చిట్టెమ్మ, అనిత, శీరిష పాల్గొన్నారు.

## నారాయణఖే యూత్ కరేజ్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసరాల వస్తువుల పంపిణీ కార్యనిర్వహణ

సంస్థ అధ్యక్షుడు ఇమ్రాన్



**కల్హేర్/నారాయణఖేడ్.13. మార్చి ప్రజాజ్యోతి :** యూత్ కరేజ సంస్థ 2020లో ప్రారంభమై అయింది. 2021లో ప్రభుత్వ అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయించబడింది. సంస్థ అధ్యక్షుడు ఇమ్రాన్ మాట్లాడుతూ, ఈ రంజాన్ మాసంలో 600 బస్తాలను పంపిణీ చేశామని తెలిపారు. ఇందులో జమ్మియతే అహేలే హదీస్ వారి తరపున 400 బస్తాలు, మిగతా 200 బస్తాలు నారాయణఖేడ్ యూత్ కరేజ్ సంస్థ తరపున పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, ప్రతినెలా అవసరమైనవారికి సహాయం అందించడంతో పాటు, ఆసుపత్రులు, నిరాశ్రయ గృహాలు, ఇతర అత్యవసర సేవలలో సహాయం చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా అందరికీ సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

## ప్రాథమిక పాఠశాల పైడిపల్లి నందు ఘనంగా స్వయంపాలన దినోత్సవం



**కల్హేర్ 13 ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ మండలం ప్రాథమిక పాఠశాల పైడిపల్లి నందు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతిబాయి తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా షిఫా, జిల్లా కలెక్టర్‌గా సర్ఫరాజ్, జిల్లా విద్యాదికారిగా తౌసిఫ్, మండల విద్యాధికారిగా శివానంద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా రమేష్, ఉపాధ్యాయులుగా స్వప్న, అక్షిత, వీరమని, ఉస్మ, స్వాతిక, మేఘన, హుమెర, మహావీన్, అనూష, శృతి,అయ్యన్, కిరణ్, అరుణ్, రాజేష్, అరవెన్, సుశాంత్‌లు వ్యవహరించారు. పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, లక్ష్మణ్ పలువురు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు



**యాచారం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గురువారం మొల్ల విగ్రహానికి కుమ్మర సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుమ్మరి సంఘం పలువురు నాయకులు మాట్లాడారు. మొల్లమాంబ దేశం గర్వించదగ్గ మహిళల్లో మొల్ల ఒకరు అని కొనియాడారు. మొల్ల తెలుగు భాషలో మొదటిగా రామాయణ కావ్యాన్ని రచించడంతో అందరిలో విశిష్టమైన స్థానం సంపాదించుకున్నారని అన్నారు. మొల్ల చేసిన సేవలను స్మరించుకుంటూనే ఆమె జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. మొల్లను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా యువజన అధ్యక్షులు ఆడాల గణేష్, నాయకులు నడికుడి కృష్ణ, చంద్రయ్య, కొండాపురం శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేద ప్రజలకు ఊరట



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి13 (ప్రజా జ్యోతి) :** సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని, ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్య ఖర్చు భారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు.అనారోగ్యంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వనస్థలిపురంకు చెందిన భవిరిశెట్టి జ్యోతి ఆర్థిక ఇబ్బందుల రిత్యా వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్ సహకారంతో మధుయాష్కీ గౌడ్ ను సంప్రదించగా స్పందించిన ఆయన రూ .60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు చెక్కును గురువారం జ్యోతి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, నరేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 21 ఏళ్లనాటి సమస్యను పరిష్కరించిన వైస్ చైర్మన్ దారం శంకర్



**కల్హేర్/నారాయణఖేడ్, మార్చ్ 13 ప్రజా జ్యోతి:** ఒకటి కాదు రెండు కాదు సుమారు 21 ఏళ్లుగా మురికి కాలువ లేక ఇళ్ల చుట్టుపక్కల నుండి వచ్చే దుర్గంధాన్ని భరిస్తూ,తప్పనిసరిగా నివాసం ఉంటున్న కాలనీ వాసులకు నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ విముక్తి కలిగించారు. ఖేడ్ మున్సిపాలిటీలోని నాలుగో వార్డులోనీ బైపాస్ రోడ్డు సమీపంలో పలు కాలనీలలో సుమారు 21 ఏళ్లనుండి మురికి కాలువలు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురయ్యారు. సమస్య గురించి కాలనీల వాసులు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ తక్షణమే స్పందించి మురికి కాల్వల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా దారం శంకర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ ప్రజల ప్రధాన అవసరాలైన మురికి కాలువలు,సిసి రోడ్లు,తాగునీరు,వీధి దీపాలు నిరంతర పర్యవేక్షణ చేసి ఏర్పాటు చేస్తున్నాము అన్నారు. పదవులు ఉన్నలేకున్నా ప్రజాసేవచేయడమే తమ ధ్యేయం అన్నారు. ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న సమస్య పరిష్కారం కావడంతో కాలనీ వాసుల ఆనందానికి అవధులు లేకుండపోయాయి. ఈ సందర్భంగా కాలుని వాసులు ఎమ్మెల్యే మరియు దారం శంకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గీతా విద్యాలయంలో ఘనంగా హెూలీ సంబరాలు


జగిత్యాల టౌన్, మార్చి13 ( ప్రజా జ్యోతి)
జగిత్యాల పట్టణంలో స్థానిక వాణి నగర్ లోని గీత విద్యాలయంలో ముందస్తు హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. నర్సరీ, ఎల్కేజీ ,యూకేజీ విద్యార్థులందరూ ఒకరికొకరు రంగులు చల్లుకొని ఆనంద ఉత్సాహాలతో హెూలీ పండుగను జరుపుకున్నారు. అలాగే ప్రైమరీ హైస్కూల్ విద్యార్థులు కూడా ఆచార్యులతో కలిసి వివిధ



రకాల రంగులు చల్లుకొని ఆనందోత్సాహాలతో పండగను ఘనంగా నిర్వహించుకొన్నారు. హెూలీ పండుగ చిన్న పెద్ద, ఆడ మగ,కులమత బేధాలు లేకుండా అన్ని రంగుల లాగే మన జీవితం కూడా వివిధ ఒడిదుడుకులను తట్టుకొని నిలబడటమే హెూలీలో రంగులు చల్లుకునే ఆంతర్యంగా భావించాలని పూర్వీకుల నుండి వస్తున్న మన సాంప్రదాయం.. కాబట్టి మన అందరి జీవితాలు హెూలీ పండగ రంగులతో ముడిపడి ఉందని భావించి,,, హెూలీ పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు... ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు, ఆచార్యులు, మాతాజీలు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## జ్యోతి బ్లాక్స్ ప్లే స్కూల్లో ముందస్తు హెూలీ సంబరాలు..

జగిత్యాల టౌన్, మార్చి13 ( ప్రజా జ్యోతి)
జగిత్యాల పట్టణంలోని జ్యోతి బ్లాక్స్ ప్లే స్కూల్ లోని చిన్నారులచే ముందస్తు హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ హెూలీ కార్యక్రమంలో నర్సరీ, ఎల్కేజీ ,యూకేజీ విద్యార్థి విద్యార్థులందరూ ఒకరికొకరు రంగులు చల్లుకొని ఆనంద ఉత్సాహాలతో ముందస్తు హెూలీ పండుగను జరుపుకున్నారు. అలాగే



చిన్నారులు వారి వారి ఆచార్యులతో కలిసి సహజ సిద్ధమైన వివిధ రకాల రంగులు చల్లుకొని ఆనందోత్సాహాలతో పండగను ఘనంగా నిర్వహించుకొన్నారు.ఈ హెూలీ పండుగ చిన్న పెద్ద, ఆడ మగ,కులమత బేధాలు లేకుండా అన్ని రంగుల లాగే మన జీవితం కూడా వివిధ ఒడిదుడుకులను తట్టుకొని నిలబడటమే హెూలీలో రంగులు చల్లుకునే ఆంతర్యంగా భావించాలని పూర్వీకుల నుండి వస్తున్న మన సాంప్రదాయ%శీ% అని స్కూల్ డైరెక్టర్ అజితరావు అన్నారు ఈ పండగ అందరి జీవితాలు హెూలీ పండగలా రంగులు విరాయలి అని అన్నారు అలాగే మన జీవితం కూడా రంగులతో ముడిపడి ఉందని భావించి,,,
హెూలీ పండుగను అంగ రంగ వైభవంగా నిర్వహించుకున్నారు ఈ రంగుల హెూలీ కేళి కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు హరిచరన్ రావు, అజితరావు, శ్రీధర్ రావు, రజిత రావు, మౌనిక రావు, ఉపాద్యుని ఉపాద్యులు,పేరెంట్స్ చిన్నారులు పాల్గొన్నారు..

## పి ఆర్ టి యు టి ఎస్ మహిళా విభాగము వారి ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు

జగిత్యాల టౌన్, మార్చి13, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ రంగుల హెూలీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఒకరు రంగులు చల్లుకుంటు సంతోషాలతో స్వీట్స్ తింటూ వేడుకలను జరుపుకున్నారు తదుపరి హెూలీ శుభాకాంక్షలు



ఒకరికి ఒకరు తెలియజేసుకున్నారు తదుపరి మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కెమికల్స్ ఉన్న రంగులను వాడకుండా సహజ సిద్ధంగా తయారు చేసుకున్న రంగులనే వాడుకొని ఆనందంగా వేడుకలను జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున శశికళ ఉపాధ్యక్షులు వసంత అనిత చందన జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ప్రశాంతి ఉపాధ్యక్షులు శ్రీదేవి మండల బాధితులు విద్యాదేవి పద్మ నాగరాణి రచన తరంగిణి సుజాత శ్రీలత సునీత రజిని తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి.

జగిత్యాల టౌన్ మార్చి 13 ప్రజా జ్యోతి: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మాదవేణి సునీల్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించక పోవడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని ఆరోపించారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఫీసు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలని, టి ఏ ఎఫ్ ఆర్ సి తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కుంధారపు రాజు, జోనల్ ఇంచార్జ్ నిఖిల్, జశ్వంత్ , ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



# హెూలీ పండుగ విశిష్టత

## హెూలి పండుగ అంటే చిన్న పెద్దా అందరికీ సంతోషదాయకమే.

జగిత్యాల మార్చి 13 ప్రజా జ్యోతి:

హెూలీ లేదా "హెూలికా పూర్ణిమ"గా పిలిచే ఈపండుగ ఉత్తర భారతదేశంలో అత్యంత ఘనంగా జరుపుకుంటారు.
సంవత్సరానికి మొత్తం 12పూర్ణిమలు వస్తాయి ఏడవ పూర్ణిమను మనము "హెూలికా పూర్ణిమ"పేరిట జరుపుకుంటాం.హెూలీ పేరుట జరుపుకునే ఈ పండుగకు చాలా పేర్లున్నాయి.హెూలీ ,హెూలికా పూర్ణిమ, ఫాల్గుణ పూర్ణిమ,డుండిక,కామదహన పూర్ణిమ,కామదహనోత్సవం ఇలా ఎన్నో పేర్లు ఉన్నాయి. జీవితం రంగుల మయంగా ఉండాలన్న ఉద్దేశంతో రంగులు చల్లుకోవడం వెనుక ఉన్న కారణం. హెూలీ పండుగను కాల పురుషునికి వీడ్కోలు పండుగగా భావిస్తారు. సంవత్సరంలో జరిగిన మంచి, చెడులను ఓసారి నెమరు వేసుకుని కాలపురుషునికి కృతజ్ఞతలు చెప్తూ జరుపుకునే పండుగ కాబట్టి హెూలీ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. హెూలీ పండుగ తర్వాత ఉగాది పండుగ వస్తుంది.ఆవిధంగా చూస్తే ప్రకృతి పండుగ అయిన ఉగాదికి స్వాగతం చెప్పేందుకు సూచనగా హెూలీ పండుగను జరుపుకుంటారు. ఒకవైపు చిరు మంచు పడుతుంటే , మరోపక్క వెండి వెన్నెల పాన్పు సిద్ధం చేసి రారమ్మని ఆహ్వానిస్తుంటే, రాత్రి వేళ ఎవరూ లేని ఏకాంతంలో దంపతులిద్దరూ ఆనందంలో తేలియాడటమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశ్యం.ఈరోజున భార్య ప్రకృతి,భర్త ప్రకృతిలో ఉన్న సహజ సౌందర్యానికి సూచన. మన్మధుడు పూజారి.నిత్య జీవితం లో ఎదురౌతున్న ఆలోచనలు,ఒత్తిడుల నుంచి ఆటవిడుపునిచ్చే రోజు హెూలీ. అందుకే చిన్నా పెద్దా అంతా కలిసి ఆనందంగాను , సంబరంగాను ఈపండుగ జరుపుకుంటారు. హెూలీ పండుగ నాడు కృష్ణున్ని పూజిస్తారు.కృష్ణుడు ,గోపికల ఆటపాటలను, రాధాకృష్ణుల ప్రేమను తలుచుకుంటారు.గొల్లపిల్లలతో కలిసి కృష్ణుడు చేసిన వెన్న దొంగతనాల గురించి చెప్పుకుంటారు కృష్ణుడు ఆరోజులలో హెూలీ ఆడేవాడని చాలా మంది విశ్వసిస్తారు.
"ప్రాచుర్యంలో ఉన్న హెూలీ కి సంబంధించిన కథ." హిరణ్యకశిపుడు అనే రాక్షసరాజు



విష్ణుమూర్తిని తన శతృవుగా భావించే వాడు.రాజ్యంలోని ప్రజలంతా తనను తప్ప మరి ఏ ఇతర దేవున్ని పూజించకూడదని శాసనం చేసినాడు. విష్ణుద్వేషిగా హిరణ్యకశిపుని ఆగడాలు రోజు రోజుకి హెచ్చుమీరుతుండేవి. హిరణ్యకశిపుని కుమారుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణుభక్తుడు.నిరంతరం హరినామ స్మరణలోనే మునిగి తేలుతూ ఉండేవాడు.హరినామం పలుకవద్దని హిరణ్యకశిపుడు ఎన్నో సార్లు ప్రహ్లాదుడిని హెచ్చరించినాడు.కానీ అది సాధ్యం కాలేదు.చివరికీ కన్న కొడుకును హతమార్చేందుకు ఎన్నో విధాలుగా హింసించినాడు. కానీ అతని ఏ ప్రయత్నం ఫలించలేదు. అప్పుడు హిరణ్యకశిపుని సోదరి హెూలికా ఒకరోజు అన్నయ్య దగ్గర కు వచ్చి తాను తన మేనల్లుడైన ప్రహ్లాదున్ని తాను సంహరిస్తానని అన్నయ్యతో చెబుతుంది.హెూలికను ఎలాంటి అగ్ని అయినా దహించలేదు అనే వరం ఉంది. ఒకరోజు రాత్రి హెూలిక, మేనల్లుడైన ప్రహ్లాదున్ని ఒడిలో కూర్చుండబెట్టుకొని అగ్నిలోకి నడుస్తుంది. ఆ మంటల్లో హెూలిక ఒడిలో ఉన్న ప్రహ్లాదునికి దైవ కృప వలన ఎలాంటి హానీ జరగలేదు. హెూలిక మాత్రం ఆ మంటల్లోనే కాలి బూడిదైంది.ఆమె వారం ఆమెకే ఏమాత్రం ఉపయోగపడలేదు.(దైవ మాయవలన). ఈకథ ఆధారంగా చెడుపై మంచి సాధించిన విజయానికి సూచనగాను ,మైత్రీభావంతోను కలిసి మెలిసి హెూలీ పండుగను జరుపుకుంటారు. సాయంత్రం పూట హెూలికా దహనం చేస్తారు. ఆ మంట చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ సంతోషాన్ని వెలిబుచ్చుతారు. హెూలీ పండుగ తరువాతి రోజు లక్ష్మీదేవికి పూజచేస్తారు.ఈ సమయంలో మెడకు ఒక సూత్రం ధరిస్తారు. ఈ సూత్రం ధరించిన వారికి ఎలాంటి కష్టాలు దరిచేరవు. రాజ్యభ్రష్టుడై ఎన్నో కష్టాలు పడుతూఉండే సందర్భంలో ఒకరింట్లో లక్ష్మీ దేవి వ్రతం జరుగుతుండగా దమయంతి అక్కడికి వెళ్లి కథ వినగా ఆ ఇల్లాలు దమయంతి మెడలో సూత్రం (దారం) కట్టింది.ఆ సూత్రం ప్రభావం వల్ల నలదమయంతులిద్దరూ మళ్లీ కలుసుకొని సుఖంగా ఉండిరి. హెూలీ పండుగ తర్వాత వచ్చే ఆదివారం రోజున భక్తులు "సూర్య వతం"చేసుకుంటారు. చైత్రమాసంలో ఈ వ్రతం చేసి సూర్యభగవానుని ఆరోగ్యం, సుఖం, శాంతిని ప్రసాదించమని ప్రార్థిస్తారు. ఈవిధంగా హెూలీ పండుగను కేవలం రంగులు చల్లుకునే పండుగ కాకుండా మన సాంప్రదాయం లో ఉన్న ఆచార వ్యవహారాలను అవి పాటించే పద్ధతిని,ఆ కాలానికి అనువైన పండుగలను జరుపుకోవాలని సూచించే సంప్రదాయాలే మన సనాతన హిందూ సాంప్రదాయాలు, పండుగలు, ఆచారాలు.

డాక్టర్ గుండి శ్రీనివాస్ శర్మ ధర్మపురి.
9848986730

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

సుల్తానాబాద్ మార్చి 13 (ప్రజా జ్యోతి)
కవయిత్రి మొల్లమాంబ జయంతి జయంతి వేడుకలను గురువారం సుల్తానాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టి.కే. శ్రీనివాస్ మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన గొప్ప కవయిత్రి, కుమ్మర కుల ఆడపడుచు కవయిత్రి ముల్లమాంబ 16వ శతాబ్దం కు చెందినదని అన్నారు. హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నదని కానీ రాష్ట్రవ్యాప్తంగా కూడా మొల్లమాంబ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని టి.కే .శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్లవెల్లి ప్రభాకర్, టి.కే. రమేష్, టి.కే .సాయిలు, టి.కే. లచ్చయ్య, టి.కే .రాజేశం, టీ.కే. సత్యనారాయణ,నాంపల్లి రవీందర్, నాంపల్లి విజయ్ కుమార్, విజ్జగిరి సంజువ్, టి.కే .శ్రీనివాస్, టి.కే .రవీందర్, టి.కే .సత్యనారాయణ, రాపోలు రాజు, టీ.కే. వెంకటేష్, బొంపల్లి సంతోష్, టి.కే .వెంకటేష్, టి.కే .సంపత్ కుమార్, టీ.కే .అజయ్ కుమార్, వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు టి.కే .శ్రీనివాస్ కోరారు. రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన కవయిత్రి మొల్లమాంబ

## నాణ్యత ప్రమాణాలతో మద్దతు ధర పై వరి పంట కొనుగోలు సన్నద్ధం కావాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన
- మార్చి 3వ వారంలో కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు శిక్షణ అందించాలి
- ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి -13: యాసంగి మార్కెటింగ్ సీజన్ లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్



కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షహెూఅదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,హెూయాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 లోహెూటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు.హెూద్దపల్లి జిల్లాలో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, దీనికి తగ్గట్టుగానే అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల జాబితా, ఇంచార్జిలను ఫైనల్ చేసి మార్చి 3వ వారంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు గన్ని బ్యాగులు.. మొదలకు సామాగ్రి అందుబాటులో ఉందో లేదో నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సామాగ్రి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. క్రాప్ బుకింగ్ ప్రకారం సన్న వడ్లు వేసిన రైతుల వివరాలు అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.హెూపంట కోతలు జరుగుతున్న నేపథ్యంలో హార్వెస్టర్లతో కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలని అన్నారు . రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాలు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు.హెూకొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలోహెూజిల్లా డీఎం మార్కెటింగ్ శ్రీకాంత్ , మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు శుభవార్త తెలిపిన విద్యాశాఖ

### మార్చి 15 నుండి ఒక్క పూట బడి

జమ్మికుంట, మార్చి13, ( ప్రజాజ్యోతి ):

తెలంగాణ లో వేసవి కాలం ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ పాఠశాల విద్యార్థులకు నెల 15వ తేదీ నుంచి ఒంటి పూట బడులు ప్రారంభం కానున్నట్లు ప్రకటించింది.. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు పనివేళలు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఉంటాయని,10వ తరగతి పరీక్ష కేంద్రం ఉన్న పాఠశాలలో మధ్యాహ్నం1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు ఉంటుంది.. ఏప్రిల్ 23న పాఠశాలలకు చివరి పనిదినం అని అధికారులు స్పష్టం చేశారు..



## జూనియర్ కాలేజీ లెక్చరర్ గా ఎంపికైన నవ్యకి ఘనసన్మానం

మల్లాపూర్ మార్చ్ 13,ప్రజాజ్యోతి:

మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సుంచుల నవ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ గా ఎంపిక కాగా, గురువారం స్థానిక నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి చదువు లో రాణిస్తూ పట్టుదల, నిరంతరం



కృషి తోనే నవ్య ప్రభుత్వ కళాశాల అధ్యపకురాలిగా గెజిటెడ్ ఉద్యోగం సాధించిందని కొనియాడారు. విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ నవ్య భవిష్యత్తు లో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ అల్లూరి అదిరెడ్డి, నాయకులు నాయిని సురేష్ గౌడ్, ఎగ్యారపు వెంకటేశ్వర్లు, సయ్యద్ ఖాజా ముస్తక్ హుస్సేన్, బట్టు గంగాధర్, నవ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా హెూలీ వేడుకలు

సుల్తానాబాద్ మార్చి 13 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గొల్లవాడ ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా హెూలీ పండుగ. విద్యార్థులు ఒకరినొకరు రంగులు పూసుకొని పండుగ సెలబ్రేషన్ను ముందస్తుగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దుగ్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సాంస్కృతి సంప్రదాయాలతో హెూలీ పండుగను జరుపుకోవాలని ముందస్తుగా విద్యార్థులతో హెూలీ పండుగ



నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనగామ వాణి తో పాటు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు

## పంచాయతీ విధులను పకడ్బందీగా నిర్వహించాలి :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

- 100% ఆస్తి పన్ను వసూలు చేయాలి
- గ్రామాలలో ఆస్తుల రీ అసెస్మెంట్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు

( ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డిపేట, మార్చి 13:
గ్రామాలలో ప్రభుత్వ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంచాయతీ శాఖ పని తీరు పై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూలు, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీజుల వసూళ్ల పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, గ్రామాలలో ఉన్న రెసిడెన్షియల్, కమర్షియల్ భవనాలు, ఇండ్ల ఆస్తి పన్ను 100% వసూలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో 17 రోజులు సమయం మాత్రమే ఉందని, ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను చేరుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా తక్కువ ఆస్తి పన్ను వసూలు చేసిన పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ చేశారు. ఆస్తి పన్ను చెల్లించిన వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు. గ్రామాలలో అవసరమైన చోట ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆస్తి పన్ను విలువ పెంచాలని, రీ - అసెస్మెంట్ చేసి సరైన ఆస్తుల విలువ ప్రకారం పన్ను వసూలు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో వ్యాపారాల ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ సకాలంలో జరిగేలా చూడాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఎక్కడైనా వ్యాపారాలు నిర్వహిస్తే సీజ్ చేయాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ పన్ను ముందుగా వసూలు చేయాల్సి ఉంటుందని అన్నారు. గ్రామాలలో మల్టీ పర్పస్ సిబ్బంది వేతనాలు ఎప్పటికప్పుడు పంచాయతీ నిధుల నుంచి చెల్లించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పరిసరాలలో అపరిశుభ్రత అధికంగా గమనిస్తున్నామని, దీన్ని నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పరిశుభ్రత పట్ల శ్రద్ధ పెట్టాలని అన్నారు.రోడ్లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని, ప్రతి రోజు ప్రజల నుంచి చెత్త సేకరణ జరగాలని అన్నారు. గ్రామాలలో పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు క్లియర్ చేయాలని అన్నారు. ఆమోదించిన ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల నుంచి ఫీజు వసూలు చేయాలని, దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా చూడాలని, ప్రజలు ప్రభుత్వం కల్పించిన 25% రీబెట్ వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని



అన్నారు. ఎల్.ఆర్.ఎస్ చేసుకోకపోతే ఇంటి నిర్మాణం అనుమతులు, ఇతరులకు అమ్మేందుకు ఆస్కారం ఉండదని, ఎల్.ఆర్.ఎస్. చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉ



ండాలని అన్నారు. ఈ సమావేశంలో డి.పి.ఓ. శరిపుద్దీన్, డి.ఎల్.పి.ఓ. నరేష్, డి.టి.సి.పి.ఓ. అన్సర్, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు

## పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి :
పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండానేనని, ఈ ప్రాంతంలో భూములను పంచిన చరిత్ర సిపిఐ పార్టీదేనని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె. సారయ్య అన్నారు. గురువారం ఇల్లందు పట్టణ సిపిఐ 15వ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు విశాల దృక్పథం కలిగి ఉంటారని, సిపిఐ పార్టీ భారతదేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని ఇప్పటివరకు



దేశంలో ఏ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగి లేదన్నారు. ప్రజలలో మమేకమై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో 10 లక్షల ఎకరాలు భూస్వాముల భూములను పేదలకు పంచిపెట్టిందని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని వారి తరఫున పోరాడి సమస్యలు పరిష్కరించేందుకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. శాఖ కార్యదర్శిగా ప్రసాద్, సహాయ కార్యదర్శిగా బోడ రవిలను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్ రావు, మాజీ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, నాయకులు బొల్లి కొమరయ్య, ప్రసాద్, షేక్ వలీ, చెరుకు సారయ్య, కమటం చంద్రకళ, శ్రీలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు

ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి :
పట్టణంలోని ఎమ్మార్జీ నారాయణ హై స్కూల్ లో గురువారం హోలీ పండుగను పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగులు చల్లుకోని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఒంగూరీ శ్రీనివాసరావు



మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బందికి, ఇల్లందు పట్టణ, మండల ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తమ పాఠశాలలో ప్రతి ఒక్క పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటు

ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి :
టీడీపీ సీనియర్ నాయకుడు మూడు వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటని



తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ పేర్కొన్నారు. గురువారం టేకులపల్లి మండలంలోని మూడు తండాలోని మూడు వెంకటేశ్వర్లు గురువారం దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూల చల్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ మూడు వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడని, పార్టీలో వారందరికీ ఆయన ఆదర్శంగా నిలిచారని, ఎందరో పార్టీ మారిన కానీ వెంకటేశ్వర్లు పార్టీని అంటి పెట్టుకోని ఉన్నారని తెలిపారు. వెంకటేశ్వర్లు ఈ ప్రాంతంలో ఎంపీటీసీగా పనిచేసి అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని తెలిపారు. మూడు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు, వారి కుమారుడు కృష్ణ టిడిపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని, వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, సీనియర్ టీడీపీ నాయకులు శ్యామ్ తీవారి, కారు నర్సన్న, మాటేలా రత్నాకర్, శ్యామ్ సుందర్, అయ్యోరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గాదె సత్యనారాయణ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు,శ్రీ సత్య సాయి ప్రశాంతి





నిలయం గౌరవ అధ్యక్షులు గాదె సత్యనారాయణ దశదిన కర్మ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని,చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..అనంతరం సంతాప సభలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ యన్.టీ.ఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ లో ఉండి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు..వారి మరణం మనందరికీ తీరని లోటు,ఈ ప్రాంతానికి వారు చేసిన సేవలు చిరస్థాయిలో నిలిచిపోతాయన్నారు..వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటు,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ,సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# రంగుల కేళి.. హోలీ...!

-మోదుగపూల.. వసన్తాహేళ
-వసంతంలో తొలి పండుగ
-వేడుకలకు సిద్ధమైన చిన్నా.. పెద్దా..
-సహజ రంగులే మేలు
-రసాయనాలతో హాని -నేడే హోలీ..!

**రంగుల పండగ రానే వచ్చింది. శిశిరను సాగనంపుతూ వసంతానికి ఆహ్వానించే సందర్భంలో వచ్చే హోలీ వేడుకకు సమయమైంది. ప్రకృతితో అనుబంధం పెనవేసుకున్న రంగుల కేళి హోలీ ఆడుకోవడానికి చిన్నా.. పెద్దా తేడా లేకుండా సిద్ధమయ్యారు. నూతన నవధాన్యాలతో తయారు చేసిన వంటకాలను మత, మతారాలకు అలంకరిస్తారు. ఊరి పొలిమేర వరకు వాయిద్యాల మధ్య ఊరేగిస్తూ తీసుకెళ్తారు. సంస్కృతి సంప్రదాయ బద్ధంగా భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి దహనం చేస్తారు.**



ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి :
సంబరాల కేళి.. ఆనందాల హోలీ...
స్నేహితులు, బంధువులు, ఆత్మీయులు, అనురాగాలను పంచుకుంటూ.. రంగులను చల్లుకునేందుకు సమాయత్తం అయ్యారు. ఒకరినొకరు పంచుకుంటారు. హోలీ అనేది రంగుల పండగ. హిందువుల వసంత కాలంలో వచ్చే ఈపండుగను భారత దేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్, ప్రవాస భారతీయులు సైతం జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ లలో ఈ పండుగను దోల్ యాత్ర, బసంత-ఉత్సబ్ అని



కాముని పూర్ణిమ శుక్రవారం రంగులమయం కానుంది. పండుగకు అవసరమయ్యే వివిధ రకాల రంగులు చల్లుకుంటారు. కుడుకల పేర్లు, చక్కెర బెండ్లు అంటారు. హోలీ పండుగను బ్రాబ్ ప్రాంతంలో భగవంతుడైన కృష్ణునికి సంబంధిత ప్రదేశాలైన మధుర, బృందావనం, నందగాల్, బర్సానాలలో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. దుల్ హేతి, దులంది, దులేంది అని కూడా పిలిచే ముఖ్యమైన రోజు హోలీ ఉత్సవం రోజున ప్రజలు రంగుల పొడిని, రంగు నీళ్లను ఒకరిపై ఒకరు జల్లుకుంటూ సంతోషంగా గడుపుతారు. హోలీ ముందు రోజున హిరణ్యకశ్యుని చెల్లెలైన హోలీక అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిస్తుంది. దీనిని హోలీక దాహన్, చోటి హోలీ అని కూడా అంటారు. హిరణ్యకశకుని చెల్లెలు హోలీక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవాలీలలతో తప్పించుకుంటాడు. అందుకే భోగి మంటలు అంటిస్తారు. హోళిక ఈ మంటలలో దహనమవుతుంది. కానీ విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు, అతని అపార భక్తి తో ఎలాంటి గాయాలు కాకుండా తప్పించు కుంటాడు. మన రాష్ట్రంలో హోలీక దహన్ ను కామ దహనం అంటారు. ఇది సాధారణంగా శీతాకాలం చివర్లో ఫిబ్రవరి, మార్చి నెలల తదుపరి వారాల్లో వచ్చే చివరి ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నా, పెద్దాలందరు ఎంతో సంతోషంగా హోలీ జరుపుకుంటారు. చిన్నారుల కోసం మార్కెట్ లో వారి అభిరుచికి తగ్గట్టుగా పలు బొమ్మ స్ప్రేయర్లు పిల్లలను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. పట్టణానికి చెందిన రంగుల వ్యాపారులు పెద్ద ఎత్తున రంగుల దుకాణాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. హోలీ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, రసాయన రంగులతో జాగ్రత్తగా ఉండాలని కంటి వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పూర్వం సహృదయంలో గులాల్, పూల రేకులు ఉపయోగించి ప్రకృతి సిద్ధమైన రంగులను వాడేవారు. కానీ నేడు పండుగ స్వరూపం మరచి



కృత్రిమ రంగులతో హోలీ జరుపుకుంటున్నారు. ఏది ఏమైనా హోలీ పండుగను సంతోషంగా జరుపుకునేందుకు అంత సిద్ధమయ్యారు.

## గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

### రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 13, ప్రజా జ్యోతి :
యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతీ గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు. ఈ జూమ్ సమీక్ష సమావేశం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ



అశ్వరావుపేటలో ఐటిఐ స్థాపనకు స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. గుర్తించిన స్థలం రహదారికి దగ్గరలో ఆర్టీసీ రవాణా సౌకర్యం కూడా ఉందని, దగ్గరలో పరిశ్రమలు కూడా ఉన్నాయని, ఐటిఐ స్థాపనకు అన్ని రకాల అనువైన స్థలాన్ని గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోనే అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ కు హబ్ గా ఉందని మరియు అశ్వరావుపేటలో వ్యవసాయ కళాశాల కూడా ఉన్నందున ఐటిఐ కళాశాలలో వ్యవసాయనికి సంబంధించి కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. దానికిగాను ఏ కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎక్కువ లాభం చేకూరుతుందో తగిన నివేదికల సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ కలెక్టర్ కు సూచించారు.



## కల్లూరులో ఎమ్మార్పీఎస్ రిలే నిరహార దీక్షలు ప్రారంభం

### చట్టం అమలు అయ్యే వరకు గ్రూప్స్ నియామకాలు నిలుపుదల చేయాలి

కల్లూరు మార్చి 13(ప్రజా జ్యోతి): ఎస్సీ వర్గీకరణ ఏబిసిడి లు గా వర్గీకరించి అసెంబ్లీలో తక్షణం చట్టం చేయాలని,ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు గ్రూప్ 1, గ్రూప్ 2 వంటి ఎలాంటి ఉద్యోగ నియామకాలు ఆపాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ నాయకత్వంలో కల్లూరు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీల్లో ఏబిసిడి లుగా వర్గీకరణ చేసి,ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అలా జరిగితేనే సమ న్యాయం జరిగినట్లు అవుతుందని అన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు ఆదూరి కిరణ్,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు బొక్క వెంకటేశ్వర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు ఖమ్మంపాటి పుల్లారావు,కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వెంగల వెంకటేశ్వర్లు,కొరకొప్పు ప్రసాద్,కంభంపాటి బాబురావు, ఆదూరి రాజశేఖర్,రావూరి సీతారాములు కనకపుడి జయరాజు,కొత్తపల్లి వీరేందర్, చెరుకుపల్లి శేఖర్,ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు ,దేవదాసు,వేల్పుల వరదయ్య, వెంగల సురేష్ తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
హోలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఒకటిగా కలసి జరుపుకునే హోలీ పండుగలో ఆనందం, ఉత్సాహం వెల్లివిరుస్తుందని నామ పేర్కొన్నారు. ఐక్యత, సామరస్యం, పరస్పర అభిమానానికి హోలీ ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ సందర్భంగా పర్యావరణానికి హానికరమైన కెమికల్ రంగులను ఉపయోగించకుండా సహజమైన రంగులతో హోలీ జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని, ఆకాంక్షిస్తూ మరోసారి హోలీ పండుగ శుభాకాంక్షలు నామ తెలిపారు.



## డీకే అరుణ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

### – ఆదివాసి సమితి కమిటీ డిమాండ్

భద్రాచలం టౌన్, మార్చి 13, ప్రజాజ్యోతి :
పార్లమెంట్ లో ఎం పి డీకే అరుణ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని భద్రాచలం ఆదివాసి కమిటీ డిమాండ్ చేసింది.గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చడానికి ఏమాత్రం అర్హతలేని వాల్మీకి,బోయాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చాలని పార్లమెంట్లో మాట్లాడిన పార్లమెంట్ సభ్యురాలు డీకె అరుణ వ్యాఖ్యల్ని భద్రాచలం ఆదివాసి సమితి కమిటీ తప్పు పట్టింది. భారత రాజ్యాంగం (షెడ్యూల్ ట్రైబ్స్), ఆర్డర్ 1950 ప్రకారం షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చడానికి ఉన్న అర్హతలు ఆదిమ లక్షణాలు, భౌగోళిక ఒంటరితనం, విలక్షణమైన సంస్కృతి సంప్రదాయాలు వంటి ప్రమాణాల ఆధారంగా తెగలను మాత్రమే జాబితాలో చేర్చే అవకాశం ఉన్నది. కానీ ఇవేమీ పరిగణంలోకి తీసుకోకుండా గత ప్రభుత్వం ఓట్ల రాజకీయంలో భాగంగా వాల్మీకి, బోయ కులాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చడం కోసం చెల్లప్ప కమీషన్ ను నియమించిందని, కమిషన్ ముందు ఆదివాసి సంఘాల నాయకులు,మేధావులు హాజరై అనేక అభ్యంతరాలు రాతపూర్వకంగా సమర్పించి, ముక్తకంఠంతో వ్యతిరేకించడం జరిగిందని అన్నారు . కానీ భారత రాజ్యాంగం పదవిలో నుండి రాజ్యాంగం మీద కనీసం అవగాహన లేని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పార్లమెంట్ సాక్షిగా వాల్మీకి బోయ కులాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చాలని కోరుతూ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖను ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరడం దారుణమైన చర్య అని పేర్కొన్నారు. అట్టి వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని, ఇప్పటికే చేర్చిన అర్హత లేని కులాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ, ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా భారత రాజ్యాంగంలో ని 5వ షెడ్యూల్ భూభాగం రక్షణ కోసం పార్లమెంటులో చర్చ పెట్టాలని, లేనియడల ఆదివాసి సమాజం నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని భద్రాచలం ఆదివాసి సమితి కమిటీ తరపున హెచ్చరించారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో సాహితి ప్రభంజనం

ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి :
కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 1,3,5వ సెమిస్టర్ ఫలితాల్లో ఇల్లందు సాహితి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని గురువారం కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ తెలిపారు. బీఎస్సీ ఎంపీసీఎస్ లో సయ్యద్ హజీరా 8.91, బి. ఉజ్వల 8.83, ఎస్.కె తస్వీర్ తబుసం 8.69, ఎస్.కె సమీరా 8.59, జి. స్వాతి 8.22, ఎస్జిపిఏ పాయింట్లు సాధించారన్నారు. అదేవిధంగా బిఎస్సి బిజెడ్సి లో జి. పల్లవి 8.86, పి. ప్రమీల 8.70, కె. రితిక 8.50, డి. నవ్య 8.48, ఎస్. కె. షరీఫా సుల్తానా 8.43, పి. శ్రావణి 8.27, యం. మణి చందన 8.22, ఎస్. కె. సారా తబసుమ్ 8.21 ఎస్జిపిఏ పాయింట్లు సాధించారని తెలిపారు. బీకాంలో ఈ. ప్రవళిక 8.70, కీర్తి ప్రజాపత్ 8.69, యండి. సన 8.34, ఎస్.కె. సాదియా తస్వీర్ 8.29, తృప్తి అగర్వాల్ 8.28, డి. ముక్తానందిని 8.09, ఆర్. స్పందన 8.07, పి. హేమంత్ కుమార్ 8.02 ఎస్జిపిఏ పాయింట్లు సాధించి సాహితి విద్యార్థుల సత్తా చాటారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా యాజమాన్యం కార్యాచరణ రూపొందించిందని తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ. దామోదర్ రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా టీడీపీ ఆఫీసు నందు పేద ప్రజలకు నిత్యం అన్నదాన కార్యక్రమం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు గత 40 రోజుల నుండి పేద ప్రజలకు నిత్యం అన్నదాన కార్యక్రమం ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో సుమారు రోజుకి 150 నుంచి 200 మందికి నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా కేతినేని హరీష్ చంద్ర తెలియజేశారు.నిత్యం అన్నదానం చేయడం పేద ప్రజలకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో భాగంగా ఖమ్మం జిల్లా సెంటర్లోని ఇలా అన్నదానం చేయడం తన కర్తవ్యం అని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తాలూరి నారాయణరావు చల్లగొండ్ల రమేష్ కొలికొండ మురళి, సంపత్ కుమార్, చింత నిప్పు నాగేశ్వరరావు నరసింహారావు చావా నరేందర్, బాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





## పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ,మరియు టై, బెల్టుల పంపిణీ

**గంధం రియాన్స్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు.**

కేసముద్రం మార్చి 13 ప్రజా జ్యోతి ప్రతినిధి: కేసముద్రం మండలం ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో గంధం రియాన్స్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా తన తల్లిదండ్రులైన గంధం సతీష్ - సమత గార్లు



విద్యార్థులకు షూ మరియు టై, బెల్టులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమారుడి పుట్టినరోజు వేడుక సందర్భంగా విద్యార్థుల సమక్షంలో వేడుకను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల అభివృద్ధి దేశ ప్రగతికి కీలకమని, విద్య ఒక పెట్టుబడి అని తర్వాతి తరానికి, విద్య మన దేశ ప్రగతికి తోడ్పడుతుందని, అలాగే దేశ అభివృద్ధిలో విద్యార్థులందరూ బాగా రాణించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ఇంచార్జ్ హెచ్.ఎం సూర్యనారాయణ గారు మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగించుకొని మంచి క్రమశిక్షణను కలిగి విద్య అభివృద్ధిని సాధించాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హెచ్.ఎం. నెహ్రూ గారు, టీచర్లు సురేష్, ప్రవీణ్, సరళ దేవి తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర కళాశాలలో ఘనంగా యువజన ఉత్సవాలు

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 13. యువతలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయడానికి యువజన ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. రాజేందర్ అన్నారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో వరంగల్ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సంఘమిత్ర



కళాశాల ప్రిన్సిపాల్ ఎలుగురి హరికృష్ణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈఓ రాజేందర్ మాట్లాడుతూ నేటి యువత రేపటి భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. యువతలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయడానికే యువజన ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొని యువత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన యంగ్ రైటర్స్, యంగ్ ఆర్టిస్ట్, ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, సాంస్కృతిక జానపద నృత్యం, సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్, సంఘమిత్ర కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెూలీ రంగేళి@త్రివేణి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు ముందస్తుగానే హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ హెూలీ పండుగ సందర్భంగా వాడే రంగులు రసాయన రహితంగా పర్యావరణహితంగా శరీరానికి హాని కలిగించనివిగా ఉండాలని అన్నారు







రసాయనాలు కలిపిన రంగులు వాడడం వల్ల చర్మ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు వాటిపై అప్రమత్తత కలిగి ఉండాలని ఆనందంగా పర్యావరణహితంగా హెూలీని జరుపుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హెూలీ పండుగ వివిధ రంగుల మిశ్రమమని మనిషి జీవితంలో ఉండే అనేక రకాల అంశాలకు ఈ రంగులు ప్రత్యేకంగా నిలుస్తాయని అన్ని రంగులు కలిసిన ఇంద్రధనస్సు ఎంత అందంగా ఉంటుందో మానవ జీవితం కూడా అంత అందంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ దుర్వినియోగం

- –పేషెంట్స్ కోసమా, కార్మికుల కోసమా
- –కే ఓసికి 2 బస్సులు సరిపోవట్లేదా
- –ప్రత్యామ్నాయంగా అంబులెన్స్ ను వాడుతున్నారా
- –అధికారులకు తెలిసే జరుగుతుందా అనే అనుమానాలు?
- –కార్మికులను తరలించే సమయంలో ప్రమాదం జరిగితే?
- –జిఎం గారూ జర దృష్టి సారించరూ!




ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి : సింగరేణి సంస్థలో కార్మికులకు ప్రమాదాలు జరిగితే ఉపయోగించే అంబులెన్సులు దుర్వినియోగానికి గురవుతుందనే విషయం కళ్లకు కనిపిస్తుంది.




సింగరేణి వాహనం ఓసి కార్యాలయం వద్ద ఉండాల్సినట్లు నిబంధనలు ఉన్నప్పటికి సిబ్బంది వాటిని కోయగూడెం నుంచి టేకులపల్లి బోడు రోడ్డు సెంటర్ వరకు కార్మికులను తరలిస్తున్నారు. కార్మికులను తీసుకెళ్ళమని చెబితే నిబంధనలను చెబుతూ డ్రైవర్లతో ఏమైనా సూటిగా మాట్లాడడం వల్లనే కార్మికులను తరలిస్తున్నారా అనేది అర్థం కానీ పరిస్థితి. దింతో వేరే గత్యంతరం లేక తీసుకెళ్ళుతున్నట్లు తెలుస్తుంది. ఇల్లందు నుంచి కోయగూడెం ఓసికి కార్మికుల రవాణా కోసం సంస్థ 2 బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది.

ఒకవేళ ఆ 2 బస్సులు సరిపోక ప్రత్యామ్నాయంగా అంబులెన్సు లో తరలిస్తున్నారా అనేది ప్రశ్నార్ధకంగా ఉంది. ఇలా కార్మికులను అంబులెన్స్ లో తరలిస్తున్న అధికారులకు తెలిసి జరుగుతుందా అనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కోయగూడెం ఓసి నుంచి టేకులపల్లి బోడు రోడ్డు సెంటర్ వరకు అంబులెన్స్ లో కార్మికులను దింపుతున్న సమయంలో అక్కడే సింగరేణి సంస్థకు చెందిన ప్రైవేటు బస్సు ఉండడం గమనార్హం. సంస్థ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అంబులెన్సు ను కార్మికులను తరలించడానికి అధికారికంగా వినియోగిస్తున్న సిబ్బంది, అందుకు పరోక్షంగా సహకరిస్తున్న అధికారులపై యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఏరియా జిఎం ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

**అంబులెన్స్ లో కార్మికులను తరలించే సమయంలో ప్రమాదం సంభవిస్తే..?**

నిబంధనలకు విరుద్ధంగా అంబులెన్స్ లో కార్మికులను తరలించే సమయంలో గనిలో ఏదైనా ప్రమాదం సంభవించి అంబులెన్స్ అత్యవసరమైన సందర్భంలో అధికారులు ఏం చేస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రూల్స్ ను పక్కాగా పాటిస్తుందని సింగరేణికి ఉన్న పేరు కాస్త ఇలా ఇష్టానుసారంగా అంబులెన్స్ దుర్వినియోగం చేస్తుండడం చెప్పుకోదగ్గ విషయం. గతంలో సైతం అంబులెన్స్ ను క్వారీలోకి పంపించిన విషయంలో భారీ దుమారమే చెలరేగింది. అయినప్పటికీ అవి ఏమీ పట్టనట్లుగా ఇలా వ్యవహరిస్తున్న తీరు అధికారులు ఏం సమాధానం చెబుతారనేది వేచి చూడాలి.

## టీజీ ఎన్ పి డి సి ఎల్ ద్వారా మెరుగైన సేవలు విద్యుత్ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా సాంకేతికంగా మరిన్ని అంశాలు జోడించి టీజీఎన్పీడీసీల్ యాప్ ను రూపొందించడం జరిగిందని, వినియోగదారుల సౌకర్యార్థం 20 ఫీచర్లతో కూడిన టీజీనపీడీసీల్ యాప్ సేవలు అందిస్తున్నామని ఇనుగుర్తి శ్రీనివాసా చారి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ . ఖమ్మం పేర్కొన్నారు .

ఇందులో ఈ క్రింది విధంగా రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్ : ఎక్కడైనా ఎటువంటి సంఘటన జరిగిన ఇందులో జీపీఎస్ లొకేషన్ ద్వారా వినియోగదారుని ఫోన్ లోని కెమెరా నుండి ఆ సంఘటను ఫోటో తీసి పంపవచ్చు . తద్వారా రిపోర్ట్ నేరుగా సంబంధిత అధికారికి వెళుతుంది. వెంటనే ఆ అధికారి స్పందించి ఆ సమస్యను పరిష్కారం చేస్తారు.కన్స్యూమర్ గ్రీవెన్స్ న్యూ కంప్లైంట్ : వినియోగదారునికి సంబంధించిన సమస్యలను నేరుగా ఇందులో పొందుపరచవచ్చును . వారి మీటర్ నెంబర్ , సమస్య తాలూకు వివరాలు ఇందులో నమోదు చేస్తే ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుంది . విద్యుత్ కు సంబంధించిన ప్రతి అంశం పై ఫిర్యాదు చేసుకునే సౌకర్యం ఇందులో ఉందని వివరించారు . కంప్లైంట్ స్టేటస్ : ఫిర్యాదు చేసిన సమస్య స్టేటస్ ను ఇందులో చూసుకునే సౌలభ్యం ఉందన్నారు . రి ఓపెన్ కంప్లైంట్: ఫిర్యాదు చేసిన సమస్య పై సంతృప్తి చెందక పోతే మరల పునరావృతం చేసుకునే వీలుందన్నారు. సెల్ఫ్ రీడింగ్ : ఇందులో వినియోగదారులు సెల్ఫ్ రీడింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగింది . ప్రతి నెల వారి విద్యుత్ బిల్లులను స్వయంగా సెల్ఫ్ మీటర్ రీడింగ్ చేసుకోవచ్చన్నారు. పే బిల్స్ : నెల వారి విద్యుత్ బిల్లులను వినియోగదారుల సర్వీస్ నెంబర్ నమోదు చేసుకొని చెల్లించవచ్చు . ఇది చాల సులభం , సౌకర్యవంతం , వేగవంతం , సురక్షితం . సమయం ఆదా చేసుకోవచ్చు . కేవలం రెండు నిమిషాల్లో చెల్లించవచ్చు . మారుతున్నా కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కటి డిజిటలైజేషన్ గ మారుతుంది కనుక ఇలా చెల్లింపుచేయం శ్రేయస్కరం.బిల్ హిస్టరీ : వినియోగదారులు చెల్లించిన విద్యుత్ బిల్లుల చెల్లింపు గత చరిత్ర ఇందులో చూసుకోవచ్చని తద్వారా ప్రతి నెల బిల్లు ఎంత వస్తుంది పోల్చుకోవచ్చని అన్నారు . అలాగే విద్యుత్ వినియోగడం ఏ నెల ఎంత పెరిగిందని చూసుకోవచ్చని తద్వారా పొదుపు చేసుకొని బిల్లు తగ్గించుకోవచ్చన్నారు.ఆన్ లైన్ పేమెంట్ హిస్టరీ : ఆన్ లైన్ ద్వారా చెల్లించిన తాలూకు సమాచారం ఇందులో ఉంటుందని వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లించిన సమాచారం ఇందులో వినియోగదారులు తెలుసుకోవచ్చని తెలిపారు . కొత్త సర్వీస్ స్థితి : కొత్త సర్వీసుల రిలీజ్ స్థితి గతులను ఎప్పటికప్పుడు అప్లికేషన్ నంబర్ ఎంటర్ చేసి తెలుసుకోవచ్చన్నారు . దీని వలన కొత్త సర్వీసుల మంజరి వేగవంతం అవుతాయాన్నారు . సమయం వృధా కాకుండా వేగవంతంగా కొత్త సర్వీసుల మంజూరు జరుగుతాయన్నారు. లింక్ ఆధార్ %ఢ% మొబైల్ : వినియోగదారుల ఆధార్, మొబైల్ నంబర్లు లింక్ చేసుకోవడం వలన విద్యుత్ బిల్లుల ప్రతి సమాచారం ప్రతి నెల ఫోన్ లకు సమాచారం అందుతుందని ,అలా సమాచారం రావడం వలన వెంటనే యాప్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చని అన్నారు . డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్ : వినియోగదారుల నెల వారి విద్యుత్ వినియోగం తాలూకు మీటర్ రీడింగ్ వివరాలు ఇందులో పొందుపరుస్తే బిల్లు తాలూకు పూర్తి సమాచారం వివరాలు చూపడం జరుగుతుందని చెప్పారు. కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలి : కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకోవడానికి సంబంధించిన పూర్తి ఇందులో పొందు పరచడం జరిగిందని, ఆ వివరాల అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పేరు , లోడ్ మార్పు గురించి : విద్యుత్ మీటర్ పేరు మార్పు గురించి సవివరాలు , లోడ్ గురించి వివరాలను ఇందులో ఉన్నాయని , ఇందులోని వివరాల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు



. పవర్ కంజంప్షన్ గైడ్ లైన్స్ : విద్యుత్ ఉపకరణాలు ఎంత వాడితే ఎంత విద్యుత్ వినియోగం అవుతుందో ఇందులో వివరించారు. టారిఫ్ డీటెయిల్స్ : విద్యుత్ వినియోగం చార్జీల వివరాలు క్యాటగిరీల వారీగా ఇందులో సవివరంగా ఉంటాయని , గృహ వినియోగదారులు , గృహేతర వినియోగదారులు , పరిశ్రమలు తదితర వివరాలు క్యాటగిరీల వారీగా చార్జీల వివరాలు పొందుపరచడం జరిగిందని తెలిపారు . ఎనర్జీ సేవింగ్ టిప్స్ : ఇందులో విద్యుత్ ఉపకరణాలు వాడుతున్నపుడు ఆచరించవలసిన పొదుపు సూచనలు విపులంగా పేర్కొన్నబడ్డాయని , విద్యుత్ పొదుపు చేయడానికి సూచనలను అనుసరించి విద్యుత్ ను పొదుపు గా వాడుకోవాలని కోరుతున్నారు . సేఫ్టీ టిప్స్ : విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలను వివరించడం జరిగిందని , ఎప్పటికప్పుడు వినియోగదారులను అప్రమత్తం చేస్తున్నామని విద్యుత్ అనేది ప్రమాదకరం అని ప్రతి ఒక్కరు గుర్తించాలని, స్వీయ నియంత్రణ ముఖ్యమని , ఎట్టి పరిస్థితిల్లో స్వంతంగా రిపేర్లు చేయకూడదని ఈ సందర్భంగా కోరారు . ఫీడ్ బ్యాక్ : వినియోగదారులకు అందిస్తున్న సేవల పట్ల ఇక్కడ అభిప్రాయాన్ని పంచుకోవచ్చని , ఇది చాల ముఖ్యం అని అందుకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకొని మరింత మెరుగైనసేవలు అందించేందుకు దోహదపడుతుందని చెప్పారు . మై అకౌంట్ : మై అకౌంట్ లో వినియోగదారుల పూర్తి వివరాలు ఉంటాయని వారి మీటర్ తాలూకు వివరాలు, తదితర సమాచారం ఉంటుందని అన్నారు .వినియోగదారుల బిల్లు సమాచారం : వినియోగదారుల బిల్లు తాలుకు సమాచారం ఉంటుందని , ఇందులో వినియోగదారుల సర్వీస్ నంబర్ ను నమోదుచేసి బిల్లు వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు .

వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు : వినియోగదారుల పరిధిలోని అధికారి ని సంప్రదించాలంటే ఇందులో నుండి తెలుసుకోవచ్చని అన్నారు . వినియోగదారులకు ఎటువంటి సందేహాలు ఉన్న మీ పరిధిలోని అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని అన్నారు . ఇలా అధికారిని సంప్రదించే అవకాశం చేర్చడం జరిగిందని వివరించారు . కాంటాక్ట్ అజ్ : ఇందులో 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నంబర్లు ఉంటాయని, సమస్యల పరిష్కారం కొరకు సంప్రదించి , సమస్యలను పరిష్కరించే వెసులుబాటు ఉందని అన్నారు . ఆ టోల్ ఫ్రీ నంబర్లు 18004250028, 1912 .

వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ లో టీజీనపీడీసీల్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని పై సేవలు పొంది మరింత నాణ్యమైన, మెరుగైన సేవలు పొంది సంస్థ కు సహకరించి , సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వ్యక్తం చేశారు.

## అష్ట భాషా కోవిదుడు. అక్షర క్రీడలో ఆరితేరిన ప్రతిభా శాలి ఆదికవి పాల్కురికి సోమనాథుడు

**తెలుగు భాషలో తొలి స్వతంత్ర కవి**

**బసవేశ్వరుని భక్తి తత్వాన్ని తెలుగు దేశాన తెలియ చెప్పిన వాడు**

**ఫాల్గుణ పౌర్ణమి రోజున లింగైక్య తిథి**

**నేడు పాల్కురికి సోమనాథుని దీపారాధన**

పాల్కురికి సోమనాథుడు (క్రీ శ 1160-1240) అందరి వంటి కవి కాదు. అన్నింటా అసామాన్యుడు. తెలంగాణ ఆదికవి. తెలుగు భాషలో తొలి స్వతంత్ర



కవి. ఆయనకు ముందు అందరూ అనువాద కవులే. సోమనాథుడు అష్ట భాషా కోవిదుడు. అక్షర క్రీడలో ఆరితేరిన ప్రతిభా శాలి, ప్రయోగ శీలి. అయినా ప్రగల్బ ప్రదర్శన లేని వాడు. జాను తెలుగులో వ్రాసి ప్రజల భాషకు కావ్య గౌరవం కల్పించిండు. భాష, భావం, వస్తువు, ఇతివృత్తం, పాత్రలు, ఛందస్సు,




ప్రక్రియ, ప్రస్తుతి అన్నింటి లోనూ నవ్య మార్గంలో నడిచిండు. ఒక విప్లవం తెచ్చిండు.

కన్నడ నేలపై ప్రభవించి సమ సమాజం, సామ్యవాదం సాధనకు వీర శైవంను ఒక పరికరంగా స్వీకరించి ప్రజలను మేలు కొలిపిన మహనీయుడు బసవేశ్వరుడు. బసవేశ్వరుని భక్తి తత్వాన్ని తెలుగు దేశాన తెలియ చెప్పిన వాడు మల్లికార్జున పండితారాధ్యుడు. ఈ ఇరువురి దివ్య చరితలను వారి బలగమైన శివ శరణుల కథలను తనివి తీరా వ్రాసిండు. తన ఇలు వేలుపు పాలకురికి సోమేశునిపై సోమనాథ స్తవం వ్రాసిండు. ద్విపదకు పద్య పదవిని ఇచ్చిండు. లక్షణ యుక్తంగా తొలి శతకాన్ని కూర్చిండు. ఉదాహరణకు ఉదాహరణగా నిలిచిండు. గద్యలతో, రగడలతో ఊగ్రూత లూగించిండు. అలతి ద్విపదలు, అలుకటి మాటలే కాదు, అరుదైన ఛందస్సులు, అబ్బుర పరిచే అక్షర విన్యాసాలు చూపించిండు. తన కాలపు సమాజాన్ని, సంస్కృతిని, కళలను, ప్రకృతిని, విజ్ఞానాన్ని, ఆనాటి సమస్తాన్ని తన కవిత్వంలో ఆవిష్కరించిండు. అంతటి మహత్తరమైన కవి మరొకరు లేరు. సోమనాథుడు తెలంగాణలో పుట్టినా, ప్రాంతానికి పరిమితం చేయలేని విశ్వ కవి. సోమనాథుడు ప్రజల మధ్య, భక్తుల నడుమ పర్యటిస్తూ శ్రీశైలం మీదుగా కన్నడ కల్య క్షేత్రాన్ని చేరుకొన్నడు. అక్కడి జంగమ మఠంలో శివ శరణి చెన్నమ్మ చెంత ఆ వృద్దాప్యంలోనూ ఆధ్యాత్మిక అనుభవాన్ని ఆస్వాదిస్తూ ఉండి పోయిండు. కాలం సమీపించి అక్కడనే లింగైక్యం చెందిండు. క్రీ శ 1240 వికారి నామ సంవత్సరం ఫాల్గుణ మాసం పౌర్ణమి నాడు ఆయన ఆత్మ శివ పరమాత్మలో లీనమైంది. ఏటా ఫాల్గుణ పౌర్ణమి నాడు కల్య క్షేత్రంలో అక్కడి జంగమ మఠం వారు సోమనాథుని సమాధి వద్ద దీపారాధన చేస్తున్నరు. విశేషం ఏమిటంటే అక్కడ స్థానికులకు సోమనాథుని గురించి తెలుసు. ఈ వ్యాసకర్త 2024 అక్టోబర్ 19న కల్య సందర్శనకు పోయినప్పుడు నాగరాజ్ అనే పాతికేండ్ల కాపుదనపు యువకుడు విశేషాలన్నీ వివరించిండు. వ్యాసకర్త మిత్రుడు రఘు కిరణ్ అయ్యంగార్ దుబాసిగా తోడు ఉన్నడు. తిరిగి వస్తున్న దారిలో ఎదురుపడ్డ కె సి ఈశ్వర్ ప్రసాద్ మరికొన్ని వివరాలు తెలిపిండు. సోమనాథుని సమాధిని విభూదితో నింపినారట. పక్కనే పెంచిన మారేడు చెట్ల నుంచి సమాధి మీద నిత్యం బిల్వ దళాలు పడే ఏర్పాటు కొనసాగుతూ వస్తున్నదట.

సోమనాథుని లింగైక్య అనంతరం పాలకుర్తిలో ఆయన పేరు మీద మందిర నిర్మాణం జరిగింది. జంగమ పెద వీరయ్య వారసులు ఆ గుడి నిర్వహణ చూస్తున్నరు. పాలకుర్తిలోని సోమనాథ కళాపీఠం వినతి మేరకు తెలుగు విశ్వవిద్యాలయం సోమనాథుని శిలా విగ్రహాన్ని ప్రదానం చేసింది. 2002 లో విగ్రహ ఆవిష్కరణ జరిగింది. 2015 నుంచి సోమనాథ కళా పీఠం ఆధ్వర్యంలో ఏటా సోమనాథుని దీపారాధన జరుగుతున్నది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పాలకుర్తి అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. స్మృతి వనం నిర్మించి సమున్నత వేదిక మీద సోమనాథుని భారీ శిలా విగ్రహాన్ని కూర్చుండ బెట్టింది. 2023 సెప్టెంబర్ 4 న ప్రారంభ సంరంభం జరిగింది. ఆ తదుపరి ప్రభుత్వం పట్టింపు లేక సోమనాథుని స్మృతి వనం వెలవెల పోతున్నది.

కల్య క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా మలచాలని కర్నాటక ప్రభుత్వం భావిస్తున్నది. ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రభుత్వం పర్యాటక మంత్రి ఎచ్ కె పాటిల్ బృందాన్ని పాలకుర్తికి పంపాలని యోచిస్తున్నది. ఈ తరుణంలో పాలకుర్తిలోని సోమనాథుని స్మృతి వనం సక్రమ నిర్వహణతో పాటు, తెలుగు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరు పెట్టవలసిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వంపై ఉన్నది.



డాక్టర్ రాపోలు సత్యనారాయణ
ఫోన్: 9440163211

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967